# స్వస్థత
# ముందుగానే మీదైయున్నది

రచయిత

**డీన్ వాల్**

అనువాదం

**సి.హెచ్. జాన్‌వెస్లీ**


ప్రచురణ :

**సి.హెచ్. అనీల్‌కుమార్**

Contact:
E-mail: healingbook1@yahoo.com



స్వస్థత
ముందుగానే మీదైయున్నది

రచయిత

డీన్ వాల్

అనువాదం

సి.హెచ్. జాన్‌వెస్లీ

# పరిచయము

ఈ పుస్తకము మీరు స్వస్థతను పొందుటకు సహాయపడును. దాని వెల యేసుక్రీస్తు చెల్లించాడు కాబట్టి స్వస్థత మీకు చెందినదైయున్నది. నీవు క్రైస్తవుడైన, కాకపోయిన దేవుని యొక్క స్వస్థతను పొందుకోవాలన్న కోరిక గలవారికై ఈ పుస్తకము వ్రాయబడెను. నీవు ఆశ కల్గిన కారణంగా అర్హుడవు అయినందుకు స్వస్థత కాదుగాని ఇది ప్రజల అందరి కొరకు దేవుని యొక్క ఉచిత వరము అయివున్నది. ఎలాంటి ఆక్షేపణ లేకుండా ఈ వచన భాగము ఎంతో ఉన్నతమైనది : బైబిల్ నుండి ఎక్కువ స్వస్థత వచనములు క్రమపర్చటం అయినది. ఆలాగునే మీరు ఒప్పుకొనుట కొరకై (బయటకు చెప్పటానికి) లేఖనములు వ్యక్తిగతముగా చేర్చబడినవి. స్వస్థత అనే వాక్య భాగము మీద బోధించడానికి ఈ పుస్తకము పూర్తిగా సరిపోదు కాని మీరు స్వస్థత పొందటానికి సులభముగా మరియు దీనిని అర్ధం చేసుకోవడానికి కొన్ని స్వస్థత లేఖనములు క్లుప్తముగా అందించటమైనది. స్వస్థపరచటము అనేది దేవుని యొక్క చిత్తము సంపూర్తిగా వ్రాయడము మా ఉద్దేశము కాదు.

ఆయన 'అబద్ధము' ఆడడు అనే మాటను బట్టి దీనిని తీసుకొన్నాము. కాబట్టి స్వస్థతను, ఒప్పుకోలును నీవు నమ్మాలి. దేవుని యొక్క వాక్యాన్ని నమ్మి అంగీకరించే వారి కొరకు స్వస్థత సిద్ధపాటు చేయబడింది. స్వస్థత పొందుకోవటానికి కొన్ని మార్గాలు కలవు. వాటి అన్నిటిని బట్టి దేవునికి కృతజ్ఞతలు. నేను దేవుని యందు నమ్మికయుంచి బైబిలు ఏమి తెలియపర్చుచున్నదో దాని నుండి స్వస్థత వచనములను వ్రాయుచున్నాను.

దేవుని వాక్యములు నమ్మి అది ఔషదముగా తీసుకొన్నట్లయితే ఎవరైనను స్వస్థత పొందుకునే ఒక మార్గము అయియున్నది. ఒకే ఒక దానిమీద ఈ పుస్తకము గురిపెట్టడమైయున్నది.

"చాలామంది ప్రజలు ఆలోచించే ఒకే ఒక మార్గము ఏమిటి అంటే యెవరో ఒకరు సహాయము చేస్తేనే దైవికమైన స్వస్థత కలుగుతుంది అని భావిస్తారు. కొంతమంది అయితే దైవికమైన స్వస్థత వారికి సహాయము చేయాలని గట్టిగా నమ్ముతారు. ఇది మీకు మీ మార్గములో ఆరోగ్యము ఇవ్వటానికి శక్తిని ఇస్తుంది. అలా చేయడం వల్ల (గంతులు) ఎగరడానికి మాత్రమే !"

# పరిచయము

మీ కారులో తక్కువ చార్జింగ్ బ్యాటరీ కలిగియున్నప్పుడు అది బయలుదేరటానికి సరిపోతుంది కాని అది ముందుకు సాగటానికి నీ యొక్క విశ్వాసమును వృద్ధిచేసుకొనే అవసరము కల్గియుంది. మీ విశ్వాసము ఎదుగుచున్నప్పుడు ఎవరో ఒకరి మీద ఆధారపడటం తప్పులేదు, కాని ఇలా ఆలోచించటం తప్పు. ఎందుకంటే ఎల్లప్పుడు నీ అవసరతల కొరకు దేవుడి మీద ఆధారపడడం కంటే ఎవరో ఒకరి మీద ఆధారపడటం తప్పు. మన జీవన విధానము కొరకు బాధ్యత తీసికొని ఎదగాలని దేవుడు కోరుకుంటున్నాడు. ఇప్పటికి కూడా ఎవరి సహాయము వల్ల, విశ్వాసము ద్వారా నీవు స్వస్థత పొందుకుంటున్నట్లయితే నీవు సత్యాన్ని పట్టుకోవడానికి ఈ పుస్తకము మీకు ఇంకనూ జీవాధారమై యున్నది. ఈ లోకములో మనము రోగముతోను మరియు రుగ్మతతోను మరియు వీడని భయముతోను బ్రతుకుచున్నాము గనుక నీ విశ్వాసము సిద్ధంగా ఉండాలి. నీవు ఎవరి విశ్వాసము మీద ఆధారపడకూడదు. ఎందుకంటే నీకు ఏదియైన అవసరత కల్గినప్పుడు వారు నీతో ఉండరు గనుక. కాబట్టి దేవుని వాక్యము అందరికొరకు ఔషదము వలె ఉచితముగా నీ శరీరమునకు ఆరోగ్యము నిచ్చుటకు శక్తితో ఉన్నది. ఒకవేళ డాక్టర్లు నీకు తప్పుడు వార్తను (రిపోర్టు) ఇచ్చినట్లయితే ఈ పుస్తకము నీకు రెండవ అవకాశము దేవుని యొద్ద నుండి ఇస్తుంది.

ఈ పుస్తకములో ఒక భాగమయిన ఒప్పుకోలు, లేఖనముల స్వస్థత అనేది ఇంతకు ముందు ప్రచురింపబడింది. దేవుని యొక్క ఔషదమును తీసుకొని స్వస్థత పొందునటువంటి అనేక సాక్ష్యములను మేము పొంది యున్నాము. మీరు కూడా ఈ మార్గము ద్వారా స్వస్థత పొందుకొన వచ్చును.

# పుస్తక సంగ్రహము


**పరిచయము**

1. స్వస్థత ముందుగానే మీదైయున్నది ... **1**

ఎ. మాదిరి ప్రార్థన

2. దేవుని వాక్యము 'ఔషధము' ... **8**

3. కొన్ని స్వస్థత వచనములు ... **14**

4. సోజ్ లేఖనములు ... **21**

5. యేసు స్వస్థతలను చూచుట ... **26**

6. ఆరోగ్యము కొరకు లేఖనముల ఒప్పుకోలు ... **34**

7. ప్రశ్నలు ... **42**

చివరిగా

## అధ్యాయము - 1

# స్వస్థత ముందుగానే మీదైయున్నది

ఇప్పుడు స్వస్థత మీదైయున్నది ! మీకు స్వస్థతను అందించటానికి యేసుక్రీస్తు గొప్ప వెలను చెల్లించాడు. దానిని ఎలా పొందుకోవాలి అనేది మీరు అందరు గమనించవలసియుంది. స్వస్థత అనేది దేవుని నుండి ఉచితముగా మీకు సిద్ధపరచడమైనది? కావున నన్ను స్వస్థపరచు అని దేవుని ఒప్పించవలసిన అవసరములేదు. ఎందుకనగా దేవుడు మిమ్ములను ప్రేమిస్తున్నాడు మరియు ముందుగానే స్వస్థతను స్థిరపరచియున్నాడు. ఇది మీదైయున్నది. నీవు స్వస్థతను అంగీకరించి దానిని ఒక వరముగా పొందుకోవలసియున్నది. దానిని సంపాదించుకోవలసిన అవసరము లేదు. ఎందుకనగా యేసుక్రీస్తు మొత్తం వెలను నీ స్వస్థత కొరకు చెల్లించాడు (దాని వెల ఆయన జీవితమే).

మొదటి పేతురు 2:24 – "మనము పాపముల విషయమై చనిపోయి, నీతి విషయమై జీవించునట్లు ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రానుమీద మోసికొనెను. ఆయన పొందిన గాయములచేత మీరు స్వస్థత నొందితిరి"

బైబిల్ చాలా స్పష్టమైయున్నది : యేసు ఆ కల్వరిపై మానవజాతి యొక్క శరీరక స్వస్థతను అదే సమయములో మన పాపముల యొక్క క్రయ ధనమును ఆయన చెల్లించాడు.



యెషయా 53:4,5 – "నిశ్చయముగా అతడు మన రోగములను భరించెను. మన వ్యసనములను వహించెను అయినను మొత్తబడిన వానిగాను దేవుని వలన బాధింపబడిన వానిగాను, శ్రమనొందిన వానిగాను మనమతనిని ఎంచితిమి. మన యతిక్రమ క్రియలను బట్టి అతడు గాయపరచబడెను. మన దోషములను బట్టి నలుగగొట్టబడెను మన సమాధానార్థమైన శిక్ష అతని మీద పడెను. అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది". యెషయ గ్రంథములోని ఈ మాటలు యేసుక్రీస్తు యొక్క గొప్ప ప్రత్యమ్నాయ బలిని ముందుగానే చెప్పబడింది. అలాగే ఆదాము యొక్క తిరుగుబాటుతనము వల్లనే శాపము యొక్క ప్రతిఫలము నుండి మానవ జాతిని విడిపించడానికి వెల చెల్లించాడు. స్పష్టముగా మీరు చూడగల్గునట్లు మన యతిక్రమములకు చెల్లించిన వెలతోపాటు దానిలో స్వస్థత కూడా ఇమిడియున్నది.

మత్తయి 8:16,17 – "సాయంకాలమైనప్పుడు జనులు దెయ్యము పట్టిన అనేకులను ఆయన యొద్దకు తీసికొని వచ్చిరి ఆయన మాటల వల్ల దెయ్యములను వెళ్ళగొట్టి రోగులెల్లను స్వస్థపరచెను. అందువలన ఆయనే మన బలహీనతలను వహించికొని మన రోగములను భరించెనని ప్రవక్తయైన యెషయా ద్వారా చెప్పబడినది నెరవేరెను".

పాపముల యొక్క క్షమాపణను మనము పొందుట కొరకు యేసుక్రీస్తు మన పాపముల కొరకు వెల చెల్లించాడు అని మనము తప్పనిసరిగా నమ్మాలి. మనమే స్వస్థతను పొందుట కొరకు యేసుక్రీస్తు స్వస్థత కొరకు వెల చెల్లించాడు అని తప్పక నమ్మాలి. యేసుక్రీస్తు ముందుగానే స్వస్థతకు వెల చెల్లించినప్పటికిని ఆయన మిమ్ములను బలవంతము చేయుటలేదు. నీవు దానిని అంగీకరించి దానిని పొందుకోవాలి. నీవు నీ జీవితములోనికి దేనిని ఆహ్వానిస్తావో, దేవుడు దానినే అనుమతిస్తాడు. చాలామంది స్వస్థతను సాధారణముగా దొంగిలించారు. ఎందుకనగా దానిని క్రియ రూపములో పొందుకోవాలి అనే అవగాహన

లేకపోవటం వల్ల మరియు దేవుడు చేయాలనే దానిమీద వారు వేచిచూడక పోవడం వలన. యేసుక్రీస్తు కల్వరి బలియాగము ద్వారా దేవుడు మన అందరి కొరకు స్వస్థతను ముందుగానే సిద్ధపరచెను. దేవున్ని మనము బ్రతిమాలటం వల్ల మీకు ముందుగానే ఇవ్వబడిన స్వస్థత అనవసరమైయున్నది. అందువలన ఆయనతో బేరమాడుటకును, ఆయన వాగ్దానమును తీసుకొనుట అవసరము లేదు. కనుక దేవుని యొద్ద నుండి కొంత పొందుకోవడానికి ప్రయత్నము అవసరములేదు. ఎందుకనగా ముందుగానే స్వస్థత కొరకు సిద్ధపాటు చేసాడు. ఆయన మనకు ముందుగానే స్వస్థతను ఇచ్చియున్నాడు అనే మాటను మనం నమ్మకపోతే దేవుడు 'అబద్ధికుడు' అనే మాట నిజమైయున్నది. యేసుక్రీస్తు వారి యొక్క స్వస్థత కొరకు బాధను భరించి చనిపోయాడు అని నమ్మకపోతే తమ పాపముల కొరకు బాధననుభవించి చనిపోయాడు అని నమ్మలేరు. నమ్మడానికి వ్యతిరేకించినవారు ఇప్పుడు వారు అనుభవిస్తున్న ఆశీర్వాదముల నుండి వేరే అయిపోయినట్లే కాక ఎవరు అయితే నమ్ముతారో వారికి పరలోకము నుండి ఎన్ని స్వస్థత మాటలో చెప్పలేము. వారు పాపము చేసారు లేక వారు ఎంతో బలహీనులు అయియున్నారు. వారు ఆరోగ్యము కొరకు దేవుడు ముందుగానే సిద్ధపాటు చేసియున్నాడు కాని దానిని మీరు విశ్వాసము ద్వారా పొందుకోవాలి అనగా దేవుడు ఏమి చెప్పాడో దానిని నమ్మవలసియున్నది. ఆయన ఏమి చెప్పాడో దానిని నీవు నమ్మడానికి ఆయన చెప్పిన దానిని ముందుగా తెలిసికోవాలి. అందువల్లనే నీవు సత్యాన్ని తెలుసుకోగల్గేలా లేఖనములు ఈ పుస్తకమందున్నవి.

దేవుడు నీయెడల వెర్రివాడుకాదు. ఆయన నిన్ను క్షమించియున్నాడు ఆయన నీకొరకే యున్నాడు ఆయన నీకు వ్యతిరేకము కాదు. నీవు ఎవరు అయినప్పటికిని స్వస్థత పొందుకోవటానికి నీపట్ల అది ఆయన చిత్తము అయివుంది. ఎవరినైన దేవుడు స్వస్థపరచడానికి ఆయన వెనుకాడడు. దానిని



ఆపుచేయడానికి ప్రయత్నించేవాడు సాతాను మాత్రమే. (అవివేకము ద్వారా, అనుమానము, అపనమ్మకము, తికమక మరియు నిరుత్సాహము). విశ్వాసి నోట నుండి విశ్వాసపు మాటలు దేవుని యొద్దకు తీసుకొని వెళ్ళడానికి సాతాను ఓడింపబడ్డాడు. బలహీనత అనేది మీ శత్రువు అయి ఉన్నది. నిన్ను చంపటానికి, దొంగిలించడానికి అతని యొక్క ఉద్దేశ్యము యోహాను 10:10 యేసుక్రీస్తు నీ కొరకు చేసిన వాని ద్వారా ఆయొక్క బలహీనత మీద నీకు అధికారము ఇవ్వబడియున్నది. దేవుడు నిన్ను ఎంతగానో ప్రేమిస్తున్నాడు. సమస్త రోగములు బలహీనతలు కల్గియున్నటువంటి శాపము నుండి నిన్ను విడిపించడానికి నీ స్థానములో బాధ భరించి నీకు బదులుగా మరణించడానికి ఆయన యేసును పంపించాడు. ఇప్పుడు యేసుక్రీస్తు సజీవుడై యున్నాడు. మరియు అందరికి ప్రభువైయున్నాడు. అందువలన రోగములు, బలహీనతలు యేసుక్రీస్తు యొక్క బలమైన అధికారముతో వదిలిపోవును. నీవు క్రైస్తవునిగా లేక విశ్వాసిగా యేసుక్రీస్తు నామములో ప్రతి రోగమును పొమ్మని గద్దించుటకు అధికారము ఇవ్వబడింది. ఆరోగ్య విషయములో కొంత సమయములో క్రమముగా స్వస్థత లభించును, కొన్ని సమయములలో దేవుని ద్వారా స్వస్థత శీఘ్రముగా లభించును. అది మనకు చాలా తక్షణమే జరుగును.

మత్తయి 13:31 – "పరలోకము, ఒకడు తీసికొని తన పొలములో విత్తిన ఆవగింజను పోలియున్నది".

ప్రాముఖ్యమైన విషయము ఏమనగా దేవుని యొక్క మాట, వాగ్దానము అంతిమ ఫలితమైయున్నది. అది ఎంతకాలము అనేదికాదు. చాలామంది ప్రజలు దేవుని యొక్క స్వస్థతను అర్థము చేసుకోవడానికి కొంత సమయమును కల్గియుంటారు. దీని ద్వారా తక్షణమే స్వస్థత జరుగకపోవటం వల్ల వారు విశ్వాసాన్ని కోల్పోతారు. నీవు కల్గియుండటానికి యేసు ఏమి చెల్లించాడో ఈ తప్పుడు ఆలోచన ద్వారా సాతాన్ని నీయొద్ద నుండి దొంగిలించనివ్వద్దు. స్వస్థత

మనదే అని బైబిల్ చెప్తుతోంది. ఎందుకనగా యేసు వెల చెల్లించాడు. మనము తక్షణమే స్వస్థత పొందుకొంటాము అని బైబిల్ మాత్రము చెప్పుటలేదు, కొన్నిసార్లు ఇది త్వరగా జరుగవచ్చు. ఇది ఒక అద్భుతము అని మనం తెలుసుకోవాలి. కొన్ని సమయాలలో ఇది కొంత సమయం తీసికోవచ్చు. కాని అది ఎంత సమయమో అనేది తెలియదు. స్వస్థత మనదైయున్నది అనే దేవుని యొక్క వాగ్ధానం మనము కలిగియున్నాము. మనం సంపూర్ణులుగాను ఆరోగ్యవంతులుగా ఉంటాము అనేది సంపూర్ణమైన ఫలితమును చూడడానికి నీ హృదయంలో నాటబడిన విత్తనము వలే ఉన్నది. కాని ఒక్కసారి నాటబడి మరియు నీళ్ళు పోయబడి నీ సర్వ శరీరానికి దేవుని యొక్క మాట స్వస్థత నిచ్చును.

స్వస్థత అనగా ఆరోగ్యాన్ని తిరిగి ఇవ్వటం. మనము ఆయనను అంగీకరించినప్పుడు ఈ విధంగా ఆయన తన వాక్యము ద్వారా మన జీవితములలోను, మన శరీరములోను కార్యము చేయును. ఇది ఆయన స్వభావము అయియున్నది. ఈ పుస్తకము అనేక విధాలుగా ఆయన వాక్యము ద్వారా స్వస్థత పొందుకోగలమని నొక్కి చెప్పుచున్నది. దేవుడు స్వస్థపరచేవాడై యున్నాడు. ఆయన చేసిన దానిలో కొంత స్వస్థత ఉంది కాబట్టి దేవుని స్వస్థత అనేది అనేక విధాలుగా నీకు వచ్చును. పోషక ఆహారము, స్వచ్ఛమైన నీళ్ళు, స్వచ్ఛమైన గాలి మరియు సూర్యరశ్మి మంచి ఆరోగ్యము నిచ్చును. దేవుడు మనకోసం సిద్ధము చేసినటువంటి వీటిని తీసుకొనుట ద్వారా చాలా రోగములను మనము జయించగలము. మానవ శరీరము దేవునిచే నిర్మాణము చేయబడినది గనుక దానికి ఏది అవసరమో అది ఇచ్చుట ద్వారా తనంతట తానే స్వస్థపడగలదు. శరీరానికి అవసరము అయిన కొన్ని అవసరతలు ఇవ్వలేకపోయినప్పటికి కూడా దేవుని వాక్యము నీకు స్వస్థత నిచ్చును. మానవ శరీరమునే నిర్మించినటువంటి ఆ మాట శరీరానికి స్వస్థత నిచ్చును.



అనుమానించవద్దు లేక మరచిపోవద్దు ఇప్పుడు స్వస్థత నీకు చెందినది. ఎందుకనగా యేసు నీకొరకై వెల చెల్లించాడు. దానిని ఉచిత వరంగా నీకు ఇచ్చియున్నాడు. అందువల్ల సాతాను నీయొద్ద నుండి ఆరోగ్యాన్ని, స్వస్థతను దొంగిలించనివ్వద్దు.

## ఎ. మాదిరి ప్రార్థన

తండ్రివైన దేవా ! నీ మాట పరిశుద్ధ బైబిల్ చెబుతుంది. యేసుక్రీస్తు బలియాగము ద్వారా స్వస్థత మాకు ఇవ్వబడింది. నీవు అబద్ధికుడవు కాదు అని నేను నమ్ముచున్నాను. అందువల్ల విశ్వాసము ద్వారా బైబిల్ చెప్పిన దానిని బట్టి ఇప్పుడు నీయొక్క స్వస్థతను, క్షమాపణను నేను అంగీకరించు చున్నాను. నేను చేసిన దానిని బట్టి నేను అర్హుడను కాను అని నాకు తెలుసు కాని యేసు ద్వారా నాకు ఇచ్చినందుకు నీకు వందనాలు.

- నా శరీరానికి, నా జీవితానికి యేసుక్రీస్తు ప్రభువైయున్నాడు అని చెప్పు చున్నాను. ఆయన మరణము నుండి లేచి బలహీనతల మీద పాపము మీద సాతాను మీద విజయము పొందియున్నాడు అని నమ్ముచున్నాను. అందువల్ల రోగములన్నిటిని, బలహీనతలను ఇప్పుడే నా శరీరము నుండి ఒదిలిపొమ్మని యేసు నామములో ఆజ్ఞాపిస్తున్నాను. నన్ను ఒంటరిగా వదిలిపెట్టు. సాతానా! ఇప్పుడు యేసుక్రీస్తు నా దేవుడైయున్నాడు.
- యేసు నా కొరకు చేసిన దాని కారణంగా నేను స్వస్థతను, ఆరోగ్యము నాదే అయి యున్నది అని నమ్ముచున్నాను. మరియు దేవుని నుండి ఉచితముగా నేను పొందుచున్నాను. ఇప్పుడు నా శరీరానికి సంపూర్ణ స్వస్థత కల్గియున్నది.
- నా శరీరమా ! నీవు ఆరోగ్యముగాను స్వస్థతనొందుటగాను యేసు

నామములో ఆజ్ఞాపించుచున్నాను నీ స్వస్థతశక్తి నా శరీరములో జరుగుచున్నందుకు యేసయ్యా నీకు వందనాలు. నన్ను బాగు చేసినందుకు వందనాలు.



**అధ్యాయము - 2**

# దేవుని వాక్యము ఔషధమైయున్నది

రోగము యొక్క లక్షణాలన్ని ఆపుచేయడానికి ఔషదము, వైద్యము చేయబడుతుంది. దేవుని వాక్యము ఉచితము అందరికి సిద్ధపడడానికి ఔషదమై యున్నది. లక్షణాలను అదుపు చేయడానికి మాత్రమేకాదు గాని శక్తి అయి యున్నది. మనుష్యులను ఆరోగ్యవంతులుగా చేయడానికి కూడా ఇది ఔషదమై ఉంది. ఇది మానవ జాతికి హాని కల్గించే ఆటంకముల నుండి విడిపించును. ఎక్కువ మోతాదువల్ల ప్రమాదము అనే భయము లేకుండా దేవుని వాక్యాన్ని ఔషదము వలె నీవు తీసుకోవచ్చు. దానిని కొనవలసిన అవసరములేదు మరియు ఎందుకనగా యేసుక్రీస్తు తన జీవితాన్ని వెలగా చెల్లించాడు.

కాని అన్ని ఔషదముల వలే దేవుని యొక్క వాక్యము తీసికొనవలసి యున్నది. ఔషదము అందరని బాగుచేయలేదు. దానిని నీవు డాక్టరు చెప్పిన విధానములో తీసుకోవాలి.

**ఇక్కడ కొన్ని సూచనలు ఉన్నవి :**

సామెతలు 4:20-23 - “నా కుమారుడా, నా మాటలను ఆలకింపుము, నా వాక్యములకు నీ చెవియొగ్గుము, నీ కన్నుల యెదుట నుండి వాటిని తొలగిపోనియ్యకుము, నీ హృదయమందు వాటిని భద్రము చేసికొనుము. దొరికిన వారికి అవి జీవమును వారి సర్వ శరీరమునకు ఆరోగ్యమును ఇచ్చును. నీ హృదయములో నుండి జీవదారలు బయలుదేరును

కాబట్టి అన్నిటికంటె ముఖ్యముగా నీ హృదయమును భద్రముగా కాపాడు కొనుము".

22 వచనము చెప్తుంది – "మన సర్వశరీరానికి ఆరోగము నిచ్చును" అని చెప్తుంది.

**ఔషదము దేవుని వాక్యమైయున్నది. మనము బలహీనులముగా ఉన్నప్పుడు ఆ వాక్యమే స్వస్థతనిచ్చునని వివరించుచున్నది. అందువల్ల వ్రాయబడిన దేవుని వాక్యము ఔషదముగా వివరించబడెను.**

తరచుగా డాక్టర్లు స్వస్థత పొందుకోటానికి ఒక విధానమును చెప్తారు. అయితే దేవుడు ఆయన వాక్యాన్ని ఔషదముగా ప్రతిరోజు వాడాలి అని ఇచ్చాడు ఎలాంటి రుసుము లేకుండా.

## పరలోకము నుండి స్వస్థత మాటలు :

డాక్టరు గారి మందుల వలె దేవుని యొక్క వాక్యాన్ని ఔషదమువలె ఉత్సాహముగా నీవు తీసుకొన్నట్లయితే అద్భుతమైన ఫలితాన్ని నీవు చూస్తావు. వాక్యాన్ని నీవు జాగ్రత్తగా తీసుకొన్నట్లయితే దేవుని ఔషదము పనిచేయడం మొదలు పెట్టుతుంది. దానిని నీవు వాక్యాన్ని వినుట ద్వారా, చదువుట ద్వారా, మాటలాడుట ద్వారా, ధ్యానించుట ద్వారా పొందుకోగలవు. (ధ్యానించుట అనగా దానిగూర్చి ఆలోచించడం, దానిని వ్యూహించటం మరియు నీకు నీవే దానిని గూర్చి మాటలాడుకోవటం).

కీర్తనలు 107:20 – "ఆయన తన వాక్కును పంపి వారిని బాగు చేసెను. ఆయన వారు పడిన గుంటలలో నుండి వారిని విడిపించెను".

దేవుడు ఏమి చేయడానికి పంపించాడో అది దానిని వృద్ధిచేయును. స్వస్థత మరియు ఆరోగ్యము నీ జీవితములో ఒక ఆశీర్వాదమనే పంటను విత్తనము ఉత్పత్తిచేయును. అది నీ హృదయములో ఉంచికొన్నట్లయితే.



లూకా 8:11 – "విత్తనము దేవుని వాక్యము". దేవుని వాక్యము విత్తనము వలె సజీవమైనది. బైబిల్ యొక్క మాటలు కనిపించని సంపూర్ణ జీవితమైయున్నది.

యోహాను 6:63 – "ఆత్మయే జీవింపచేయుచున్నది; శరీరము కేవలము నిష్ప్రయోజనము. నేను మీతో చెప్పియున్న మాటలు ఆత్మీయ జీవమునై యున్నవి".

హెబ్రీయులకు 4:12 – "ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులు గల యెటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలకు కీళ్లను మూలుగను విభజించునంత మట్టుకు యరుచు, హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది".

వ్రాయబడిన దేవుని మాటలు మనకు జీవితమును ఆతీతమైన శక్తిని అనుగ్రహించెను. దేవుని యొద్ద నుండి వచ్చు స్వస్థత శక్తిని మనము అనుభవించలేము.

**బైబిలులో వ్రాయబడిన దేవుని మాటలు మృతముగాను జీవములేని వాటిగా కన్పించవచ్చు విత్తనమువలె అవి సజీవమైనవియు మరియు సర్వశరీరమునకు ఆరోగ్యమును, జీవమును ఇచ్చినవైయున్నవి.**

## దేవుని వాక్యము ఔషదమైయున్నది :

యోహాను 8:31,32 – "కాబట్టి యేసు, తనను నమ్మిన యూదులతో – మీరు నా వాక్యమందు నిలిచినవారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు; అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులుగా చేయును"

**యేసు :** ఉత్తరావాది అని నీవు కల్గియున్నావు. ఆయన మాట నీకు స్వేచ్చను, బలహీనతల నుండి విడుదలను నిచ్చును కాని నీవు ఆయన యందు

నిలిచియుండాలి లేక ఆయన వాక్యమునందు కొనసాగాలి. సత్యాన్ని నీవు తెలిసికొనేంత వరకు దేవుని వాక్యముచేత పోషింపబడాలి అప్పుడు ఆ సత్యములో నీవు నడవగలవు మరియు అది నిన్ను స్వతంత్రునిగా చేయును.

- దేవుని వాక్యాన్ని ఔషధముగా మనం తీసుకొన్నప్పుడు దేవుడు ఏమి చెప్పాడో దానిని నమ్మడానికి వినడానికి చేయును. ఎవరికైన ఏదైన చెప్పిన దానికంటే పైన మనం దేవుని మాటను ఉంచాలి. దేవుని కంటే శక్తి సామర్థ్యము జ్ఞానము మరి యెవరికిని లేవు. అందువల్ల ఇతరులు చెప్పే దానికంటే దేవుని మాటపైన మనం నమ్మకం ఉంచాలి. ఎప్పుడైతే విచారము అని విలువబడే రోగలక్షణాల మీద వ్యతిరేకమైన ........... మీద మనం ధ్యానించడం ప్రారంభిస్తామో అప్పుడు నెమ్మదిగా వాక్యాన్ని ఔషదముగా తీసికొని బైబిలులో ఇవ్వబడిన నడిపింపు గుండా వెళ్ళవలెను. విచారము అనేది సరియైన దానిమీద మనస్సు పెట్టేది కాదు, సరికాని దానియందు ధ్యానించేదైయున్నది. బైబిల్ ధ్యానము నిన్ను ఊహలలోనికి నడిపించును. నీవు దేనిని ఆలోచిస్తున్నావో నీకు నీవు ఏమి చెప్పుకుంటున్నావో అంతర్గతముగాను, బాహ్యముగాను నిన్ను నడిపించును.
- నీకు నీవు ఎలా చూచుకోగలవు? నీవు బాగున్నావా అని నీకు నీవు చూచుకోగలవా? లేక చెడినవాడవు అని నీకు నీవు చూచుకోగలవా? సరిగ్గా నీవు దేవుని వాక్యాన్ని ధ్యానించినట్లయితే నీవు మంచిగా ఉన్నావు అని నీకు నీవు చూచుకోగలవు, నీకు నీవు మంచిగా ఉన్నావు అని క్రియలలోను, మాటలలోను ఆలోచన కల్గి ఉంటావు.
- మన విశ్వాసము, మన నిర్ణయము ఎలా సంబంధమును కల్గి యున్నామో అవి మాటలైయున్నవి; మన అంతట మనకు, దేవునికి, సాతానుకు మరియు ఇతరులకు మనం దేవుని మాటను నమ్మడానికి



నిర్ణయించుకొన్నప్పుడు (అది స్వస్థత మనదై యున్నది). మనం చక్కగా మాటలాడటం ప్రారంభిస్తాము. హెబ్రీ 4:14; 10:23. బైబిలు చెప్తుంది దేవుని వాక్యంలో మనం ఒప్పుకొనిన దానిని గట్టిగా చేపట్టుదాం ఎందుకనగా మనలను నెమ్మదిగా ఉంచటానికి ఎల్లప్పుడు ఆత్మీయ పోరాటం ప్రయత్నిస్తుంది.

అందువల్ల "గట్టిగా వ్రేలాడు" నమ్మకం కల్గి విశ్వాసపు మాటలు మాట్లాడండి ! విశ్వాసము అనే మంచి పోరాటం పోరాడు! నీవు అనుమానము పడకుండ ఉండుటకు శోదనను ఒదిలిపెట్టాలి. కాని దేవుని వాక్యాన్ని అనుసరించుట ద్వారా నీకు చెందినదైయున్న స్వస్థతను, లేక కారణం లేని ఆలోచనలను సాతాను నీ యొద్ద నుండి దొంగిలించ నీయవద్దు.

- అబద్ధము ఆడనటువంటి బలవంతుడైన దేవున్నే నిత్యజీవపు మాటలను చూస్తూ తాత్కాలిక జీవితం వైపు చూడకుండా మనం నిర్ణయించుకోవాలి శారీరక జీవితంలో నిజముకాని వాటిమీద నమ్మిక యుంచటము తప్పు అయి యున్నది. కాని దేవుని వాక్యము మీద ఆధారపడగల్గాలి. దేవుని వాక్యము మన శరీరమునకు ఔషదమైయున్నది అని జ్ఞాపకము ఉంచుకోవాలి. అది మన శరీరమునకు స్వస్థత, పరిపూర్ణతను ఇచ్చును. దేవుని వాక్యము తప్పక స్వస్థతనిచ్చును అది దేవుని యొక్క శక్తియు మరియు దానిని మాటలాడినటువంటి దేవుని అధికారమైయున్నది. మనము దేవుని వాక్యము నందుండి ఆ వాక్యము యొక్క పనిని మనం చేయనివ్వాలి.
- ఎలాంటి రోగమును, బలహీనతను కల్గియున్నప్పటికి దేవుని వాక్యము దానిని శుద్ధిచేయును. మనం చూస్తున్న సృష్టి దేవుని మాటచేత సృష్టింపబడెను. ఎందుకనగా సృష్టించటానికి దేవుడు తన మాటను

(వాక్యము) ఉపయోగించెను. ఆయన సృష్టించిన దానికి ఆయన మాటలు స్వస్థతను తేగలదు.

సామెతలు 4:22 – "దొరికిన వారికి అవి జీవమును వారి సర్వ శరీరమునకు ఆరోగ్యమును ఇచ్చును"

విశ్వాసముతో నీవు దేవుని మాటను తీసుకొన్నట్లయితే అది మంచి ఔషధము అని నీవు గమనించగలవు. దేవుని వాక్యము పరిపూర్ణమైన ఔషదమైయున్నది. దాని ద్వారా ఎలాంటి ఇతర హానికరములు ఉంటవు, ప్రతి బలహీనత మీద అది పనిచేయును మరియు అందరు దానిని పొందుకోగలరు.



## అధ్యాయము - 3
# కొన్ని స్వస్థత వచనములు

ఈ అధ్యాయము మీయొక్క ధ్యానము కొరకు కొన్ని వచనములు. న్యూకింగ్‌జేమ్స్ తర్జుమా నుండి దానిని చదవడానికి వీలుగా మరియు వాటి యొక్క ప్రాధ్యానత నొక్కి చెప్పడమైనది.

ప్రతి వచనాన్ని ఎక్కువగాను తరచుగాను చదవాలి అదే నిజంగా మన జీవితానికి సంపూర్ణ జీవమైయున్నది. దేవుడు తన మాటతో మానవజాతిని సృష్టించునప్పుడు యే జీవము అయితే ఆ మాటలలో ఉన్నదో ఆ జీవమే ఈ మాటల యందు కల్గియున్నది.

- నిర్గమ 15:16బి – "నిన్ను స్వస్థపరచు యెహోవాను నేనే"
- నిర్గమ 23:25 – "నీ దేవుడైన యెహోవానే సేవించవలెను. అప్పుడు ఆయన నీ ఆహారమును, నీ పానమును దీవించును. నేను నీ మధ్య నుండి రోగము తొలగించెదను"
- నిర్గమ 23:26 – "కరుపు దిగబడినదియు గొడ్డుదియు నీ దేశములోను ఉండదు, నీ దినముల లెక్క సంపూర్తి చేసెదను"
- సంఖ్యాకాండము – "దేవుడు అబద్దమాడుటకు ఆయన మానవుడు కాడు పశ్చాత్తాపపడుటకు ఆయన నరపుత్రుడుకాడు ఆయన చెప్పి చేయకుండునా? ఆయన మాట యిచ్చి స్థాపించకుండునా?

- ద్వితీయోపదేశకాండము 7:15ఎ – “యెహోవా నీ యొద్ద నుండి సర్వరోగములను తొలగించును”
- ద్వితీయోపదేశకాండము 30:19 – “నేడు జీవమును మరణమును ఆశీర్వాదమును శాపమును నేను నీయెదుటను ఉంచి, భూమ్యాకాశము లను మీమీద సాక్షులుగా పిలుచుచున్నాను”
- కీర్తనలు 91:16 – “దీర్ఘాయువుచేత అతనిని తృప్తిపరచెదను. నా రక్షణ అతనికి చూపించెదను”
- కీర్తనలు 103:2,3 – “నా ప్రాణమా యెహోవాను సన్నుతించుము ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము ఆయన నీ దోషములన్నిటిని క్షమించువాడు నీ సంకటములన్నిటిని కుదుర్చువాడు”
- కీర్తనలు 107:20 – “ఆయన తన వాక్కును పంపి వారిని బాగు చేసెను ఆయన వారు పడిన గుంటలలో నుండి వారిని విడిపించెను”
- కీర్తనలు 118:17 – “నేను చావను సజీవుడనై యెహోవా క్రియలు వివరించెదను”
- సామెతలు 4:20–22 – “నా కుమారుడా, నా మాటలను ఆలకింపుము నా వాక్యములకు నీ చెవి యొగ్గుము. నీ కన్నుల యెదుట నుండి వాటిని తొలగిపోనియ్యకుము. నీ హృదయమందు వాటిని భద్రము చేసికొనుము. దొరికిన వారికి అవి జీవమును వారి సర్వ శరీరమునకు ఆరోగ్యమును ఇచ్చును”

Fear not, for I am with you; be not dismayed
For I am your God. I will strengthen you, yes, I will



# కొన్ని స్వస్థత వచనాలు

(Some Healing Verses)

- యెషయా 41:10బి – “నీకు సహాయము చేయువాడను నేనే నీతియను నా దక్షిణ హస్తముతో నిన్ను ఆదుకొందును”
- యెషయా 53:5 – “మన యతిక్రమ క్రియలనుబట్టి అతడు గాయపరచబడెను మన దోషములను బట్టి నలుగగొట్టబడెను మన సమాధానార్థమైన శిక్ష అతనిమీద పడెను. అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది”
- యిర్మీయా 29:11 – “నేను మిమ్మును గూర్చి ఉద్దేశించిన సంగతులను నేనెరుగుదును, రాబోవు కాలమందు మీకు నిరీక్షణ కలుగునట్లుగా అవి సమాధానకరమైన ఉద్దేశములేగాని హానికరమైనవి కావు”
- మత్తయి 4:23 – “యేసు వారి సమాజ మందిరములలో బోధించుచు (దేవుని) రాజ్యమును గూర్చిన సువార్తను ప్రకటించుచు, ప్రజలలోని ప్రతి వ్యాధిని, రోగమును స్వస్థపరచుచు గలిలయ యందంతట సంచరించెను”
- మత్తయి 6:10 – “పరలోకమందున్న మా తండ్రీ, నీ నామము పరిశుద్ధ పరచబడుగాక, నీ రాజ్యము వచ్చుగాక, నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరునుగాక”
- మత్తయి 8:16–17 – “సాయంకాలమైనప్పుడు జనులు దయ్యములు పట్టిన అనేకులను ఆయన యొద్దకు తీసికొనివచ్చిరి. ఆయన మాట వలన దయ్యములను వెళ్ళగొట్టి రోగులనెల్లను స్వస్థపరచెను. అందువలన – ఆయనే మన బలహీనతలను వహించుకొని మన రోగములను భరించెనని ప్రవక్తయైన యెషయా ద్వారా చెప్పబడినది

నెరవేరెను"

- మార్కు 9:23 – "అందుకు యేసు – నమ్ముట నీవలననైతే, నమ్ము వానికి సమస్తమును సాధ్యమేయని అతనితో చెప్పెను"
- మార్కు 11:23 – "ఎవడైనను ఈ కొండను చూచి – నీవు ఎత్తబడి సముద్రములో పడవేయబడుదువని చెప్పి, తన మనస్సులో సందేహింపక తాను చెప్పినది జరుగునని నమ్మిన యెడల వాడు చెప్పినది జరుగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను"
- మార్కు 11:24-25 – "అందుచేత ప్రార్థన చేయునప్పుడు మీరు అడుగుచున్న వాటినెల్లను పొందియున్నామని నమ్ముడి. అప్పుడు అవి మీకు కలుగునని మీతో చెప్పుచున్నాను. మీకు ఒకనిమీద విరోధమే మైనను కలిగియున్నయెడల, మీరు నిలువబడి ప్రార్థన చేయునప్పుడెల్లను వాని క్షమించుడి"
- లూకా 8:50 – "యేసు ఆ మాట విని – భయపడవద్దు; నమ్మిక మాత్రముంచుము, ఆమె స్వస్థపరచబడునని అతనితో చెప్పి"
- లూకా 9:2 – "దేవుని రాజ్యమును ప్రకటించుటకును రోగులను స్వస్థపరచుటకును వారినంపెను"
- లూకా 9:19 – "వారు – బాప్తిస్మమిచ్చు యోహాననియు, కొందరు ఏలీయాయనియు, కొందరు పూర్వకాలపు ప్రవక్తి యొకడు లేచెననియు చెప్పుకొనుచున్నారనిరి"
- లూకా 13:16 – "ఇదిగో పదునెనిమిది ఏండ్ల నుండి సాతాను బంధించిన అబ్రాహాము కుమార్తెయైన యీమెను విశ్రాంతి దినమందు ఈ కట్లు నుండి విడిపింపగలదా? అని అతనితో చెప్పెను"
- యోహాను 8:31బి-32 – "మీరు నా వాక్యమందు నిలిచినవారైతే



నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు; అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయునని చెప్పెను"

- అపొస్తలుల కార్యములు 5:16 – "మరియు యెరూషలేము చుట్టు నుండు పట్టణముల జనులు రోగులను అపవిత్రాత్మలచేత పీడింపబడిన వారిని మోసికొని కూడివచ్చిరి. వారందరు స్వస్థత పొందిరి"
- రోమా 5:11 – "మృతులలో నుండి యేసును లేపిన వాని ఆత్మ మీలో నివసించిన యెడల, మృతులలో నుండి క్రీస్తు యేసును లేపిన వాడు చావునకులోనైన మీ శరీరములను కూడ మీలో నివశించుచున్న తన ఆత్మ ద్వారా జీవింపజేయును"
- 2 కొరింథీ 4:13 – "కృప యెక్కువ మంది ద్వారా ప్రబలి దేవుని మహిమ నిమిత్తము కృతజ్ఞతాస్తుతులు విస్తరింపజేయులాగున, సమస్త మైనవి మీకొరకై యున్నవి"
- 2 కొరింథీ 4:18 – "క్షణ మాత్రముండు మీ చులకని శ్రమ మీకొరకు అంతకంతకు ఎక్కువగా నిజమైన మహిమ భారమును కలుగజేయు చున్నది. ఏలయనగా దృశ్యమైనవి అనిత్యములు; అదృశ్యమైనవి నిత్యములు"
- 2 కొరింథీ 10:5 – "మేము వితర్కములను, దేవుని గూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టి"
- గలతీ 3:13,14 – "ఆత్మను గూర్చిన వాగ్దానము విశ్వాసము వలన మనకు లభించునట్లు, ఆ భారము పొందిన ఆశీర్వచనము క్రీస్తు యేసు ద్వారా అన్యజనులకు కలుగుటకై, క్రీస్తు మనకోసము శాపమై మనలను ధర్మశాస్త్రము యొక్క శాపము నుండి విమోచించెను; ఇందు గూర్చి

– మ్రానుమీద వ్రేలాడిన ప్రతివాడును శాపగ్రస్తుడు అని వ్రాయబడి యున్నది”

- ఎఫెస్సీయులకు 6:16 – “ఇవన్నియుగాక విశ్వాసమను డాలు పట్టుకొనుడి; దానితో మీరు దుష్టుని అగ్ని బాణములన్నిటిని ఆర్పుటకు శక్తిమంతులవుదురు”
- ఫిలిప్పీయులకు 2:13 – “ఎందుకనగా మీరు ఇచ్ఛయించుటకును కార్యసిద్ధి కలుగజేసికొనుటకును, తన దయాసంకల్పము నెరవేరుటకై మీలో కార్యసిద్ధి కలుగజేయువాడు దేవుడే”
- 1 థెస్సలోనిక 5:23 – “సమాధానకర్తయగు దేవుడే మిమ్మును సంపూర్ణముగా పరిశుద్ధపరచునుగాక. మీ ఆత్మయు, జీవమును, శరీరమును మన ప్రభువైన యేసుక్రీస్తు రాకడ యందు నిందా రహితముగాను, సంపూర్ణముగాను ఉండునట్లు కాపాడునుగాక!”
- 1 థెస్సలోనిక 5:21,22 – “సమస్తమును పరీక్షించి మేలైనదానిని చేపట్టుడి; ప్రతివిధమైన కీడునకును దూరముగా ఉండుడి”
- 1 తిమోతి 6:12 – “విశ్వాస సంబంధమైన మంచి పోరాటము, నిత్య జీవమును చేపట్టుము. దాని పొందుటకు నీవు పిలువబడి అనేక సాక్షుల యెదుట ఒప్పుకోలు ఒప్పుకొంటివి”
- 2 తిమోతి 1:7 – “దేవుడు మనకు శక్తియు, ప్రేమయు, ఇంద్రియ నిగ్రహమును గల ఆత్మనే యిచ్చెను గాని పిరికితనము గల ఆత్మ నియ్యలేదు”
- హెబ్రీ 11:1 – “విశ్వాసమనునది నిరీక్షింపబడువాటి యొక్క నిజ స్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువునైయున్నది”



- యాకోబు 5:15 – “విశ్వాస సహితమైన ప్రార్థన ఆ రోగిని స్వస్థపరచెను ప్రభువు అతని లేపును; అతడు పాపములు చేసినవాడైతే పాపక్షమాపణ నొందును”
- 1 పేతురు 2:24 – “మనము పాపముల విషయమై చనిపోయి, నీతి విషయమై జీవించునట్లు, ఆయన తానే తన శరీరమందు మన పాపము లను మ్రానుమీద మోసికొనెను. ఆయన పొందిన గాయములచేత మీరు స్వస్థత నొందితిరి”
- 3 యోహాను 1:2

**“ప్రియుడా, నీ ఆత్మ వర్ధిల్లుచున్న ప్రకారము నీవు అన్ని విషయముల లోను వర్ధిల్లుచు సౌఖ్యముగా ఉండవలెనని ప్రార్థించుచున్నాను”**

## అధ్యాయము - 4
# సోజ్ లేఖనములు
(SOZO Scriptures)

క్రొత్త నిబంధన గ్రీకు భాషలో వ్రాయబడెను కాబట్టి ఆంగ్లములో వ్రాయబడిన అన్ని తర్జుమా అయియున్నవి. కొన్ని మాటలు ఒకటి కంటే ఎక్కువలో అర్థాలు కల్గియుండటం వల్ల తర్జుమా చేసేవారు ఏది సరియైన పదమో దానిని ఎన్ను కోవలసి వచ్చెను. వాళ్ళ నమ్మకానికి తాకిన దానినే తర్జుమా చేసిరి. క్రొత్త నిబంధనలో సోజ్ (SOZO) అనే గ్రీకు పదము 'కాపాడు' అనే మామూలు మాటగా తర్జుమా చేయబడింది. కాని అన్ని ప్రమాదాల నుండి బాధలలో నుండి విడుదల అనే భావము ఇందులో ఇమిడియున్నది. దీని అర్థం సంపూర్ణత చేయుటకు, క్షేమము, గొప్పగా మరియు ఆరోగ్యకరముగా స్వస్థ పరచుటకు మరియు ఆరోగ్యము తిరిగి ఇచ్చుటకు తిరిగి జన్మించటానికి రక్షింపబడటం అనేది అపరిమితమైయున్నది. దానిలో కూడా స్వస్థత కల్గి యున్నది. దీని అర్థము సంపూర్ణ విడుదలయైయున్నది. ఇవ్వబడిన ఈ వచనములు తర్జుమా చేసేవారు ఈ విధంగా చూపించారు 'సోజ్' అనగా శరీరక స్వస్థత కూడా చూపిస్తుంది. గ్రీకు భాష నుండి ఆంగ్లములో తర్జుమా చేయబడిన ధైర్యము అనే మాటలన్ని సోజ్ (SOZO) అయి వున్నవి."

- మార్కు 5:23 – "నా చిన్న కుమార్తె చావనైయున్నది; అది బాగుపడి



బ్రతుకునట్లు నీవు వచ్చి దానిమీద నీ చేతులుంచవలెనని ఆయనను మిగుల బతిమాలుకొనగా"

- మార్కు 10:52 – "అందుకు యేసు – నీవు వెళ్లుము; నీ విశ్వాసము నిన్ను స్వస్థపరచెనని చెప్పెను. వెంటనే వాడు త్రోవను ఆయన వెంట చూపుపొంది వెళ్లెను"
- లూకా 8:36 – అది చూచినవారు దయ్యములు పట్టినవాడేలాగు స్వస్థత పొందెనో జనులకు తెలియజేయగా"
- లూకా 18:42 – "యేసు – చూపు పొందుము, నీ విశ్వాసము నిన్ను స్వస్థపరచెనని వానితో చెప్పెను"

## సోజ్ లేఖనములు

- అపొస్తలుల కార్యములు 14:9 – "అతడు పౌలు మాటలాడుట వినెను. పౌలు అతని వైపు తేరిచూచి, స్వస్థత పొందుటకు అతనికి విశ్వాస ముండెనని గ్రహించి".

ఇవ్వబడిన 17 వచనములు న్యూ కింగ్ జేమ్స్ నుండి తర్జుమా చేయబడినవి. 'ధైర్యము' అనే మాట కొరకు తప్ప మార్పు చెందినటువంటి కనిపెట్టు వంటి అర్థము సోజ్ (SOZO) అనే మాట నుండి వచ్చినటువంటి అర్థము.

క్రొత్త నిబంధనలోని గ్రీకు పదమైన సోజ్ అనే పదము ఆధారముగా తీసుకొనుకొన్నప్పుడు ఆ మాటలు "రక్షణ" మరియు "రక్షింపబడెను" అను మాటలు ఇవ్వబడిన వచనములోనికి మార్చబడినవి స్వస్థత నొందు మరియు స్వస్థతనొందెను వాటిమీద నీవు ధ్యానించుటకు. అయినప్పటికి తర్జుమా దారులు 'ధైర్యము' అనే మాట వారు ఎన్నుకోలేదు. లేఖన భాగములు అర్థము చేసుకోవడానికి, వినడానికి ఖచ్చితమైన అర్థాన్ని వారు ఉపయోగించారు.

ఎందుకనగా మనం చూస్తున్నట్లుగా సోజ్ అనగా శరీరక బలహీనత నుండి విడుదల అనే అర్ధము కల్గియున్నది. శరీరక స్వస్థతలకు లేఖనముల నిజమైన అర్ధము పరిమితము కాదుగాని శరీరక స్వస్థత ఇందులో ఇమిడియున్నది. స్వస్థతలను పొందుకోవడానికి విశ్వాసము పనిచేస్తుంది. అలాగే తిరిగి జన్మించబడటానికి మరియు పాపము యొక్క క్షమాపణ పొందుకొనుటకు చేయును.

- యోహాను 12:47 – "ఎవడైనను నా మాటలు వినియు వాటిని గైకొనకుండిన యెడల నేనతనికి తీర్పుతీర్చను. నేను లోకమునకు తీర్పుతీర్చుటకు రాలేదుగాని లోకమును రక్షించుటకే వచ్చితిని"
- లూకా 8:12 – "త్రోవ ప్రక్కనుండువారు వారు వినువారుగాని నమ్మి రక్షణపొందకుండునట్లు అపవాది వచ్చి వారి హృదయములో నుండి వాక్యమెత్తికొనిపోవును"

## పరలోకము నుండి స్వస్థత మాటలు

- లూకా 19:10 – "నశించినదానిని వెదకి రక్షించుటకు మనుష్య కుమారుడు వచ్చెను"
- అపొ.కా. 11:14 – "నీవును నీ యింటివారందరును ఏ మాటల వలన రక్షణ పొందుదురో ఆ మాటలు అతడు మీతో చెప్పునని, తన యింట నిలిచి తనతో చెప్పిన యొక దేవదూతను చూచిన సంగతి మీకు తెలిపెను"
- అపొ.కా. 15:11 – "ప్రభువైన యేసు కృపచేత మనము రక్షణ పొందుదమనె నమ్ముచున్నాము గదా? ఆలాగే వారును రక్షణ పొందు దురు అనెను"



- 1 కొరింథీ 1:21 – "దేవుని జ్ఞానానుసారముగా లోకము తన జ్ఞానము చేత దేవునిని ఎరుగకుండినందున, సువార్త ప్రకటనయు వెఱ్ఱితనము చేత నమ్మువారికి రక్షించుట దేవుని దయాపూర్వక సంకల్పమాయెను"
- రోమా 10:13 – "ఎందుకనగా – ప్రభవు నామమును బట్టి ప్రార్థన చేయు వాడెవడో వాడు రక్షింపబడును"
- 1 తిమోతి 1:15 – "పాపులను రక్షించుటకు క్రీస్తు యేసు లోకమునకు వచ్చెనను వాక్యము నమ్మదగినదియు పూర్ణాంగీకారమునకు యోగ్యమునై యున్నది"
- రోమీయులకు 10:9 – "అదేమనగా – యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయ మందు విశ్వసించిన యెడల, నీవు రక్షింపబడుదువు"
- హెబ్రీయులకు 7:25 – "ఈయన తన ద్వారా దేవుని యొద్దకు వచ్చు వారి పక్షమునే విజ్ఞాపనము చేయుటకు నిరంతరము జీవించుచున్నాడు గనుక వారిని సంపూర్ణముగా రక్షించుటకు శక్తిమంతుడైయున్నాడు"
- యాకోబు 5:15 – "విశ్వాస సహితమైన ప్రార్థన ఆ రోగిని స్వస్థ పరచును, ప్రభువు అతని లేపును; అతడు పాపములు చేసినవాడైతే పాపక్షమాపణ నొందును"
- యోహాను 3:17 – "లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకే గాని లోకమునకు తీర్పుతీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు"
- అపొ.కా. 16:31 – "అందుకువారు – ప్రభువైన యేసునందు విశ్వాస ముంచుము; అప్పుడు నీవును నీ యింటివారును రక్షణ పొందుదురని చెప్పి"

- అపొ.కా. 4:12 – "మరి ఎవని వలనను రక్షణ కలుగదు; ఈ నామముననే మనము రక్షణ పొందవలెనుగాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అనెను"
- ఎఫెసీ 2:8 – "మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడి యున్నారు; ఇది మీవలన కలిగినదికాదు, దేవుని వరమే"
- 1 తిమోతి 2:3-4 – "ఇది మంచిదియు మన రక్షకుడగు దేవుని దృష్టికి అనుకూలమైనదియునై యున్నది. ఆయన మనుష్యులందరు రక్షణపొంది సత్యమును గూర్చిన అనుభవజ్ఞానము గలవారై యుండ వలెనని యిచ్ఛయించుచున్నాడు"



## అధ్యాయము - 5
# యేసు స్వస్థతలను చూచుట

స్వస్థత గూర్చి ఈ అధ్యాయాలను చదువుతూ ఉండగా యేసు దేవుని యొక్క చిత్తాన్ని మన కొరకు ఆయన చేసిన వాటినన్నింటిని ఎప్పుడు మనం మరచిపోకూడదు. హెబ్రీ 13:8 "యేసుక్రీస్తు నిన్న నేడు ఒకే రీతిగా ఉన్నాడు" యేసుక్రీస్తు పరలోకానికి వెళ్ళిన తరువాత కూడ స్వస్థత కార్యాన్ని తన శిష్యుల ద్వారా కొనసాగిస్తున్నాడు.

- అపొ.కా. 10:28 – "అదేమనగా దేవుడు నజరేయుడైన యేసును పరిశుద్ధాత్మతోను శక్తితోను అభిషేకించెననునదియే. దేవుడాయనకు తోడైయుండెను గనుక ఆయన మేలు చేయుచు, అపవాదిచేత పీడింప బడిన వారినందరిని స్వస్థపరచుచు సంచరించుచుండెను"
- మత్తయి 4:23,24 – "యేసు వారి సమాజ మందిరములలో బోధించుచు, (దేవుని) రాజ్యమును గూర్చిన సువార్తను ప్రకటించుచు రోగమును స్వస్థపరచుచు గలిలయ యందంతట సంచరించెను. ఆయన కీర్తి సిరయ దేశమంతట వ్యాపించెను. నానా విధములైన రోగముల చేతను వేదనలచేతను పీడింపబడిన వ్యాధిగ్రస్తులనందరిని దయ్యము పట్టినవారిని, చాంద్రరోగులను, పక్షవాయువు గలవారిని స్వస్థపరచెను."

## యేసు స్వస్థతను చూచుట

- మత్తయి 8:7,8; 13 – "నీవు విశ్వసించినట్లుగా నీకు జరుగునుగాక! అతని సేవకుడు అదే సమయములో స్వస్థతనొందెను"
- మత్తయి 8:15-17 – "ఆమె చెయ్యి ముట్టగా జ్వరమాయెను విడిచెను; అంతట ఆమెలేచి ఆయనకు ఉపచారము చేయసాగెను. సాయంకాల మైనప్పుడు జనులు దయ్యములు పట్టిన అనేకులను ఆయన యొద్దకు తీసికొని వచ్చిరి. ఆయన మాటవలన దయ్యములను వెళ్ళగొట్టి రోగుల నెల్లను స్వస్థపరచెను. అందువలన – ఆయనే మన బలహీనతలను వహించుకొని మన రోగములను భరించెనని ప్రవక్తయైన యెషయా ద్వారా చెప్పబడినది నెరవేరెను"
- మత్తయి 9:35 – "యేసు వారి సమాజ మందిరములలో బోధించుచు రాజ్య సువార్త ప్రకటించుచు, ప్రతివిధమైన రోగమును ప్రతివిధమైన వ్యాధిని స్వస్థపరచుచు, సమస్త పట్టణముల యందును గ్రామముల యందును సంచారము చేసెను"
- మత్తయి 12:10,13 – "వారాయన మీద నేరము మోపవలెనని – విశ్రాంతి దినమున స్వస్థపరచుట న్యాయమా? అని ఆయనను అడిగిరి"
- 13 వచనము – "ఆ మనుష్యునితో – నీ చెయ్యి చాపుమనెను. వాడు చెయ్యి చాపగా రెండవ దానివలె అది బాగుపడెను"
- మత్తయి 12:15,16ఎ – "యేసు ఆ సంగతి తెలిసికొని అచ్చట నుండి వెళ్ళిపోయెను. బహుజనులాయనను వెంబడింపగా ఆయన వారిని స్వస్థపరచెను"
- మత్తయి 12:22 – "అప్పుడు దయ్యము పట్టిన గ్రుడ్డివాడును మూగ వాడునైన యొకడు ఆయన యొద్దకు తేబడెను. ఆయన వానిని స్వస్థ



పరచి నందున ఆ మూగవాడు మాటలాడు శక్తియు చూపును గలవాడాయెను"

## పరలోకము నుండి స్వస్థత మాటలు

- మత్తయి 13:15 – "ఈ ప్రజలు కన్నులారా చూచి, చెవులారా విని, హృదయములో గ్రహించి మనస్సు త్రిప్పుకొని నావలన స్వస్థత పొందుకుండునట్లు వారి హృదయములో గ్రహించి మనస్సు త్రిప్పుకొని నావలన స్వస్థత పొందకుండునట్లు వారి హృదయము క్రొవ్వినది, వారి చెవులు వినుటకు మందములైనవి, వారు తమ కన్నులు మూసికొనియున్నారు గనుక మీరు వినుటమట్టుకు విందురుగాని గ్రహింపనే గ్రహింపరు, చూచుటమట్టుకు చూతురుగాని యెంత మాత్రమును తెలిసికొనరు"
- మత్తయి 14:14 – "ఆయన వచ్చి ఆ గొప్ప సమూహమును చూచి, వారిమీద కనికరపడి, వారిలో రోగులైన వారిని స్వస్థపరచెను"
- మత్తయి 15:28 – "అందుకు యేసు – అమ్మా, నీ విశ్వాసము గొప్పది; నీవు కోరినట్లే నీకు అవునుగాక అని ఆమెతో చెప్పెను. ఆ గడియలోనే ఆమె కుమార్తె స్వస్థత నొందెను"
- మత్తయి 15:30 – "బహు జనసమూహములు ఆయన యొద్దకు కుంటివారు, గ్రుడ్డివారు, మూగవారు, అంగహీనులు మొదలైన అనేకులను తీసికొనివచ్చి ఆయన పాదముల యొద్ద పడవేసిరి. ఆయన వారిని స్వస్థపరచెను"
- మత్తయి 17:18 – "అంతట యేసు ఆ దయ్యమును గద్దింపగా అది వానిని వదలిపోయెను; ఆ గడియ నుండి ఆ చిన్నవాడు స్వస్థత నొందెను"

- మత్తయి 19:2 – "బహు జనసమూహములు ఆయనను వెంబడింపగా, ఆయన వారిని అక్కడ స్వస్థపరచెను"
- మత్తయి 21:14 – "గ్రుడ్డివారును కుంటివారును దేవాలయములో ఆయన యొద్దకు రాగా ఆయన వారిని స్వస్థపరచెను"

## యేసు స్వస్థతను చూచుట

- మార్కు 1:34 – "ఆయన నానావిధ రోగములచేత పీడింపబడిన అనేకులను స్వస్థపరచి, అనేకమైన దయ్యములను వెళ్లగొట్టెను. అవి తన్ను ఎరిగియుండినందున ఆయన ఆ దయ్యములను మాటలాడ నియ్యలేదు"
- మార్కు 3:10 – 'ఆయన అనేకులను స్వస్థపరచెను గనుక రోగ పీడితులైన వారందరు ఆయనను ముట్టుకొనవలెనని ఆయనమీద పడుచుండిరి"
- మార్కు 6:5-6 – "అందువలన కొద్దిమంది రోగుల మీద చేతులుంచి వారిని స్వస్థపరచుట తప్ప మరి ఏ అద్భుతమును ఆయన అక్కడ చేయజాలకపోయెను. ఆయన వారి అవిశ్వాసమునకు ఆశ్చర్యపడెను"

  6వ వచనము – "ఆయన చుట్టుపట్లనున్న గ్రామములు తిరుగుచు బోధించుచుండెను"
- లూకా 4:18 – "ప్రభువు ఆత్మ నామీద ఉన్నది. బీదలకు సువార్త ప్రకటించుటకై ఆయన నన్ను అభిషేకించెను చెరలో నున్నవారికి విడుదలను, గ్రుడ్డివారికి చూపును (కలుగునని) ప్రకటించుటకును, నలిగిన వారిని విడిపించుటకును"
- లూకా 4:40 – "సూర్యుడస్తమించుచుండగా నానావిధ రోగములచేత



పీడింపబడుచున్న వారు ఎవరెవరి యొద్ద నుండిరో వారందరు ఆ రోగులను ఆయన యొద్దకు తీసికొని వచ్చిరి; అప్పుడాయన వారిలో ప్రతివారిమీద చేతులుంచి, వారిని స్వస్థపరచెను"

- లూకా 5:15 – "అయితే ఆయనను గూర్చిన సమాచారము మరి ఎక్కువగా వ్యాపించెను. బహుజన సమూహములు ఆయన మాట వినుటకును తమ రోగములను కుదుర్చుకొనుటకును కూడివచ్చు చుండెను"
- లూకా 6:17-19 – "ఆయన వారితో కూడ దిగివచ్చి మైదానమందు నిలిచినప్పుడు ఆయన శిష్యులు గొప్ప సమూహమును, ఆయన బోధ వినుటకును తమ రోగములను కుదుర్చుకొనుటకును యూదయ దేశమంతటి నుండియు, యెరూషలేము నుండియు, తూరు సీదోనను పట్టణముల సముద్రతీరముల నుండియు వచ్చిన బహుజన సమూహమును

  18 – అపవిత్రాత్మలచేత బాధింపబడిన వారును వచ్చి స్వస్థతనొందిరి.

  19 – ప్రభావము ఆయనలో నుండి బయలుదేరి అందరిని స్వస్థ పరచుచుండెను. గనుక జనసమూహ మంతయు ఆయనను ముట్ట వలెనని యత్నము చేసెను"

## పరలోకము నుండి స్వస్థత మాటలు

- లూకా 8:43-44 – "అప్పుడు పండ్రెండేండ్ల నుండి రక్తస్రావ రోగము గల యొక స్త్రీ యెవనిచేతను స్వస్థతనొందనిదై ఆయన వెనుకకు వచ్చి

  44 – ఆయన వస్త్రపు చెంగు ముట్టెను. వెంటనే ఆమె రక్తస్రావము నిలిచిపోయెను"

- లూకా 8:47-48 – "తాను మరుగైయుండలేదని, ఆ స్త్రీ చూచి, వణకుచు వచ్చి ఆయన యెదుట సాగిలపడి, తాను ఎందు నిమిత్తము ఆయనను ముట్టెనో, వెంటనే తాను ఏలాగు స్వస్థపడెనో ఆ సంగతి ప్రజలందరి యెదుట తెలియజెప్పెను.

  48 – అందుకాయన – కుమారీ, నీ విశ్వాసము నిన్ను స్వస్థపరచెను, సమాధానము గలదానవై పొమ్మని ఆమెతో చెప్పెను"

- లూకా 9:11 – "జనసమూహములు అది తెలిసికొని ఆయనను వెంబడింపగా, ఆయన వారిని చేర్చుకొని, దేవుని రాజ్యమును గూర్చి వారితో మాటలాడుచు, స్వస్థత కావలసినవారిని స్వస్థపరచెను"

- లూకా 13:11-16

  11 – మీలో తండ్రియైనవాడు తన కుమారుడు చేపనడిగితే చేపకు ప్రతిగా పామునిచ్చునా? గుడ్డునడిగితే తేలునిచ్చునా?

  12 – కాబట్టి మీరు చెడ్డవారైయుండియు, మీ పిల్లలకు మంచి యీవులనియ్య నెరిగియుండగా

  13 – పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగు వారికి పరిశుద్ధాత్మను ఎంతో నిశ్చయముగా అనుగ్రహించుననెను.

  14 – ఒకప్పుడాయన మూగ దయ్యమును వెళ్ళగొట్టుచుండెను. ఆ దయ్యము వదలిపోయిన తరువాత మూగవాడు మాటలాడెను గనుక జనసమూహములు ఆశ్చర్యపడెను.

  15 – అయితే వారిలో కొందరు – వీడు దయ్యములకు అధిపతియైన బయెల్జెబూలు వలన దయ్యములను వెళ్ళగొట్టుచున్నాడని చెప్పుకొనిరి.



  16 – మరికొందరు ఆయనను శోధించుచు – పరలోకము నుండి యొక సూచక క్రియను చూపుమని ఆయన నడిగిరి."

- లూకా 14:3-4 – "యేసు – విశ్రాంతి దినమున స్వస్థపరచుట న్యాయమా కాదా? అని ధర్మశాస్త్రోపదేశకులను పరిసయ్యులను అడుగగా వారూరకుండిరి. అప్పుడాయన వానిని చేరదీసి స్వస్థపరచి పంపివేసి"

- లూకా 17:12-15, 16ఎ – "ఆయన యొక గ్రామములోనికి వెళ్ళు చుండగా పదిమంది కుష్టరోగులు ఆయనకు ఎదురుగా వచ్చి దూరమున నిలిచి

  13 – యేసుప్రభువా, మమ్ము కరుణించుమని కేకలు వేసిరి

  14 – ఆయన వారిని చూచి – మీరు వెళ్లి, మిమ్మును యాజకులకు కనుపరచుకొనుడని వారితో చెప్పెను. వారు వెళ్ళుచుండగా శుద్ధులైరి.

  15 – వారిలో ఒకడు తనకు స్వస్థత కలుగుట చూచి,

  16 – గొప్ప శబ్దముతో దేవుని మహిమపరచుచు, తిరిగి వచ్చి ఆయనకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించెను"

- లూకా 22:50-51

  51 – అయితే యేసు – ఈ మట్టుకు తాళుడని చెప్పి, వాని చెవి ముట్టి బాగు జేసెను"

- యోహాను 5:5-9

  5 – "అక్కడ ముప్పది యెనిమిది ఏండ్ల నుండి వ్యాధిగల యొక మనుష్యుడుండెను

6 – యేసు, వాడు పడియుండుట చూచి, వాడప్పటికి బహు కాలము నుండి ఆ స్థితిలో నున్నాడని యెరిగి – స్వస్థపడ గోరుచున్నావా అని వానినడుగగా

7 – ఆ రోగి – అయ్యా, నీళ్ళు కదిలింపబడినప్పుడు నన్ను కోనేటి లోనికి దించుటకు నాకు ఎవడును లేడు గనుక నేను వచ్చు నంతలో మరియొకడు నాకంటె ముందుగా దిగునని ఆయనకు ఉత్తరమిచ్చెను.

8 – యేసు – నీవు లేచి నీ పరుపెత్తికొని నడువుమని వానితో చెప్పగా

9 – వెంటనే వాడు స్వస్థతనొంది తన పరుపెత్తికొని నడిచెను"

– అపొస్తలుల కార్యములు 9:33,34
"అక్కడ పక్షవాయువు కలిగి యెనిమిది ఏండ్ల నుండి మంచము పట్టి యుండిన ఐనియ అను ఒక మనుష్యుని చూచి పేతురు – ఐనియా, యేసుక్రీస్తు నిన్ను స్వస్థపరచుచున్నాడు, నీవు లేచి నీ పరుపు నీవే పరచుకొనుమని అతనితో చెప్పగా" వెంటనే అతడు లేచెను"



## అధ్యాయము – 6

# ఆరోగ్యము కొరకు లేఖనముల ఒప్పుకోలు

దేవుని మాటను వ్యక్తీకరించటానికి ఇవ్వబడిన వాక్యములు దేవునియొక్క శక్తి నింపబడియున్నది. అవి నీ కొరకు దేవుని ఔషదమైయున్నందు వల్ల విసుగుచెందకుండా తరచుగా వాటిని మాటలాడవలెను. అవి నీలో వేరు పారును, మార్పును తీసుకొనివచ్చును మరియు స్వస్థత అనే పంటను తెచ్చును.

**'అందువల్ల వాటిని బిగ్గరగా మాటలాడు'**

నీవు ఆరోగ్యమనే విత్తనమును విత్తుచున్నావు. బైబిలు నుండి ఈ మాటలు మాటలాడుట ద్వారా నీ యొక్క విశ్వాసాన్ని పోషించుచున్నావు.

– ఫిలిప్పీ 2:11 – "ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహి మార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతి నామమునకు పైనామమును ఆయనకు అనుగ్రహించెను"

– రోమీయులకు 10:9,10 – "అదేమనగా – యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల, నీవు రక్షింపబడుదువు.

10 – ఏలయనగా నీతి కలుగునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును, రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును"

"నిన్ను స్వస్థపరచు యెహోవాను నేనే" అని చెప్పిన ఆయన నామమును స్మరించుచున్నాను (నిర్గమ 15:26).

స్వస్థపరచేవాడు యేసయ్యా ! బాధపెట్టేవాడు సాతాను."

- అపొ.కా. 10:38 – "అదేదనగా – దేవుడు నజరేయుడైన యేసును పరిశుద్ధాత్మతోను శక్తితోను అభిషేకించెననునదియే. దేవుడాయనకు తోడైయుండెను గనుక ఆయన మేలు చేయుచు, అపవాదిచేత పీడింప బడిన వారినందరిని స్వస్థపరచుచు సంచరించుచుండెను"
- హెబ్రీ 13:8 – "యేసుక్రీస్తు నిన్న, నేడు ఒక్కటే రీతిగా ఉన్నాడు; అవును యుగయుగములకును ఒక్కటే రీతిగా ఉండును"
- యోహాను 10:105 – "గొఱ్ఱెలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితిని"
- 3 యోహాను 2 – **"ప్రియుడా, నీ ఆత్మ వర్థిల్లుచున్న ప్రకారము నీవు అన్ని విషయములలోను వర్థిల్లుచు, సౌఖ్యముగా ఉండవలెనని ప్రార్థించుచున్నాను"**
- ఫిలిప్పీ 4:19 – "కాగా దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తు యేసునందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును"
- హెబ్రీ 13:6 – "ప్రభువు నాకు సహాయకుడు, నేను భయపడను"
- యోవేలు 3:10 – "బలహీనుడు – నేను బలాఢ్యుడను అనుకొనవలెను"
- యెషయా 33:24 – "నాకు దేహములో బాగులేదని అందులో నివసించు వాడెవడును అనడు దానిలో నివసించు జనుల దోషము పరిహరింపబడును"
- 1 పేతురు 2:24బి – "ఆయన పొందిన గాయములచేత మీరు స్వస్థత



నొందితిరి"

- మార్కు 11:23 – "ఎవడైనను ఈ కొండను చూచి – నీవు ఎత్తబడి సముద్రములో పడవేయబడుమని చెప్పి, తన మనస్సులో సందేహింపక తాను చెప్పినది జరుగునని నమ్మిన యెడల వాడు చెప్పినది జరుగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను"
- హెబ్రీ 3:1 మరియు 4:14 – "ఆకాశమండలము గుండా వెళ్ళిన దేవుని కుమారుడైన యేసు అను గొప్ప ప్రధాన యాజకుడు మనకు ఉన్నాడు గనుక మనము ఒప్పుకొనిన దానిని గట్టిగా చేపట్టుదము"
- సామెతలు 18:21 – "జీవ మరణములు నాలుక వశము దాని యందు ప్రీతిపడువారు దాని ఫలము తిందురు"
- లూకా 8:11 – "విత్తనము దేవుని వాక్యము"

## ఆరోగ్యము కొరకు లేఖనముల ఒప్పుకోలు

- హెబ్రీ 10:23; 4:14 – "వాగ్దానము చేసినవాడు నమ్మదగినవాడు గనుక మన నిరీక్షణ విషయమై మన మొప్పుకొనినది నిశ్చయముగా పట్టుకొందము"
- రోమా 4:20,21 – "అవిశ్వాసము వలన దేవుని వాగ్దానము గూర్చి సందేహింపక దేవుని మహిమపరచి, ఆయన వాగ్దానము చేసిన దానిని నెరవేర్చుటకు సమర్థుడని రూఢిగా విశ్వసించి విశ్వాసము వలన బలము నొందెను"
- రోమా 4:19 – "మరియు అతడు విశ్వాసమునందు బలహీనుడు కాక, రమారమి నూరేండ్ల వయస్సు గలవాడైయుండి, అప్పటికి తన శరీరము మృతతుల్యమైనట్లును, శారా గర్భము మృతతుల్యమైనట్లును ఆలోచించెను గాని"

- ఫిలిప్పీ 3:3 – శరీరము మీద నా యొక్క నిరీక్షణ"
- 2 కొరింథీ 5:7 – "గనుక ఈ దేహములో నివశించుచున్నంత కాలము ప్రభువునకు దూరముగా ఉన్నామని యెరిగి యుండుము, ఎల్లప్పుడును ధైర్యము గలవారమై యున్నాము."
- యోహాను 17:17 – "సత్యమందు వారిని ప్రతిష్టచేయుము; నీ వాక్యమే సత్యము"
- సామెతలు 4:20–22 – "నా కుమారుడా, నా మాటలను ఆలకింపుము నా వాక్యములకు నీ చెవియొగ్గుము, నీ కన్నుల యెదుట నుండి వాటిని తొలగిపోనియ్యకుము నీ హృదయమందు వాటిని భద్రము చేసికొనుము. దొరికిన వారికి అవి జీవమును వారి సర్వ శరీరమునకు ఆరోగ్యమును ఇచ్చును"
- సామెతలు 16:24 – "ఇంపైన మాటలు తేనెపట్టువంటివి అవి ప్రాణమునకు మధురమైనవి యెముకలకు ఆరోగ్యకరమైనవి"
- అపొ.కా. 20:32 – "ఆయన మీకు క్షేమాభివృద్ధి కలుగజేయును"
- యోహాను 8:31–32 – "కాబట్టి యేసు, ... మీరు నా వాక్యమందు నిలిచినవారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు; అప్పుడు సత్యము మిమ్ములను స్వతంత్రులనుగా చేయును"
- గలతీ 5:13 – **"మీరు స్వతంత్రులుగా ఉండుటకు పిలువబడితిరి"**

## పరలోకము నుండి స్వస్థత మాటలు

- మీరు క్రీస్తు సంబంధులైతే ఆ పక్షమందు అబ్రాహాము యొక్క సంతానమై యుండి వాగ్ధాన ప్రకారము వారసులైయున్నారు (గలతీ 3:7, 29; అపొ.కా. 10:34; లూకా 13:16) (దేవుడు పక్షపాతి కాదు)



- ఎఫెస్సీ 2:10బి – "మనము క్రీస్తు యేసునందు సృష్టింపబడినవారమై ఆయన చేసిన పనియైయున్నాము"
- 2 కొరింథీ 5:17 – "కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను ఇదిగో క్రొత్తవాయెను"
- కొలస్సీ 2:10 – "మరియు ఆయన యందు మీరును సంపూర్ణులై యున్నారు; ఆయనే సమస్త ప్రధానులకును అధికారులకును శిరస్సై యున్నాడు;"
- 1 కొరింథీ 6:19–20 – "మీ దేహము దేవుని వలన మీకు అనుగ్రహింపబడి, మీలో నున్న పరిశుద్ధాత్మకు ఆలయమై యున్నదని మీ రెరుగరా? మీరు మీసొత్తు కారు, విలువపెట్టి కొనబడినవారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి"
- రోమా 12:1 – "సజీవయాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడి"
- ఆత్మను గూర్చిన వాగ్ధానము విశ్వాసము వలన మనకు లభించునట్లు అబ్రహాము పొందిన ఆశీర్వచనము క్రీస్తు యేసు ద్వారా అన్యజనులకు కలుగుటకై, క్రీస్తు మనకోసము శాపమై మనలను ధర్మశాస్త్రము యొక్క శాపము నుండి విమోచించెను" (గలతీ 3:13; ద్వితీయోప 28:61; మత్తయి 16:19; ఫిలిప్పీ 2:9)
- మార్కు 9:23 – "అందుకు యేసు – (నమ్ముట) నీవలననైతే, నమ్ము వానికి సమస్తమును సాధ్యమేయని అతనితో చెప్పెను"
- ఫిలిప్పీ 4:13 – "నన్ను బలపరచు వానియందే నేను సమస్తమును చేయగలను"

## ఆరోగ్యము కొరకు లేఖనముల ఒప్పుకోలు

- కీర్తన 27:1 – "యెహోవా నాకు వెలుగును రక్షణయునైయున్నాడు"
- ఎఫెస్సీ 6:10 – "తుదకు ప్రభువు యొక్క మహాశక్తిని బట్టి ఆయన యందు బలవంతులైయుండుడి"
- "మీలో ఉన్నవాడు లోకములో ఉన్నవానికంటే గొప్పవాడు" (1 యోహాను 4:4; అపొ.కా. 10:38; లూకా 13:16).
- "ఆయన మనలను అంధకార సంబంధమైన అధికారములో నుండి విడుదలచేసి, తను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్య నివాసులుగా చేసెను. ఆ కుమారుని యందు మనకు విమోచనయు, అనగా పాపక్షమాపణ కలుగుచున్నది" (కొలస్సీ 1:12–14).
- "వారు గొఱ్ఱెపిల్ల రక్తమును బట్టియు, తామిచ్చిన సాక్ష్యమును బట్టియు వానిని జయించియున్నారు కాని, మరణము వరకు తమ ప్రాణములను ప్రేమించినవారు కాదు" (1 యోహాను 4:4; ప్రకటన 12:11).
- "కాబట్టి దేవునికి లోబడియుండుడి, అపవాదిని ఎదిరించుడి, అప్పుడు వాడు మీయొద్ద నుండి పారిపోవును" (యాకోబు 4:7; మార్కు 16:17).
- "నీకు విరోధముగా రూపింపబడిన యే ఆయుధమును వర్ధిల్లదు. (యెషయా 54:17; 1 కొరింథీ 1:30).
- "నీకు అపాయమేమియు రాదు ఏ తెగులును నీ గుడారమును సమీపించదు" (కీర్తనలు 91:10).
- "ఇదిగో పాములను తేళ్లను త్రొక్కుటకును శత్రువు బలమంతటి మీదను మీకు అధికారము అనుగ్రహించియున్నాను; ఏదియు మీకెంత



మాత్రమును హానిచేయదు" (లూకా 10:19; మార్కు 16:17).

- "ఆశీర్వాదమునకు వారసులవుటకు మీరు పిలువబడితిరి గనుక కీడుకు ప్రతికీడైనను దూషణకు ప్రతి దూషణయైనను చేయక దీవించుడి" (1 పేతురు 3:9).

## పరలోకము నుండి కొన్ని స్వస్థత మాటలు

- "ఒకని యెడల ఒకడు దయగలిగి కరుణా హృదయులై క్రీస్తు నందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరు నొకరినొకరు క్షమించుడి" (ఎఫెస్సీ 4:32; మార్కు 11:25.
- "జీవమును ప్రేమించి మంచి దినములు చూడగోరువాడు చెడ్డదాని పలుకకుండ తన నాలుకను, కపటపు మాటలు చెప్పకుండ తన పెదవులను కాచుకొనవలెను. అతడు కీడు నుండి తొలగి మేలుచేయ వలెను. సమాధానమును ఎదకి దాని వెంటాడవలెను" (1 పేతురు 3:10,11).
- "సంతోషము గల మనస్సు ఆరోగ్య కారణము. నలిగిన మనస్సు ఎముకలకు ఎండిపోజేయును" (సామెతలు 17:22).
- "ఆయన మిమ్మును గూర్చి చింతించుచున్నాడు గనుక మీ చింత యావత్తు ఆయన మీద వేయుడి" (1 పేతురు 5:7).
- "నీ దేవుడైన యెహోవానే సేవింపవలెను. అప్పుడు ఆయన నీ ఆహారమును నీ పానమును దీవించును. నేను నీ మధ్య నుండి రోగము తొలగించెదను. ఆయన మాట వలన దయ్యములను వెళ్ళగొట్టి రోగుల నెల్లను స్వస్థపరచెను" (నిర్గమ 23:25; మత్తయి 8:17).
- "నిశ్చయముగా అతడు మన రోగములను భరించెను మన వ్యసనము

లను వహించెను అయినను మెత్తబడినవానిగాను దేవుని వలన బాధింపబడిన వానిగను శ్రమనొందిన వానిగాను మనమతనిని ఎంచితిమి. మన యతిక్రమ క్రియలనుబట్టి అతడు గాయపరచబడెను మన దోషములను బట్టి నలుగగొట్టబడెను మన సమాధానార్థమైన శిక్ష అతని మీద పడెను. అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది" (యెషయా 53:4,5).

- "మీరు పులిపిండి లేనివారు గనుక క్రొత్త ముద్ద అవుటకై ఆ పాతదైన పులిపిండిని తీసి పారవేయుడి. ఇంతేకాక క్రీస్తు అను మన పస్కా పశువు వధింపబడెను" (1 కొరింథీ 5:7; నిర్గమ 12 అధ్యా.).
- "సమస్త జనముల కంటె ఎక్కువగా నీవు ఆశీర్వదింపబడుదువు. యెహోవా నీయొద్ద నుండి సర్వ రోగములను తొలగించును" (ద్వితీ. 7:14,15).
- "ఆయన తన వాక్కును పంపి వారిని బాగుచేసెను ఆయన వారు పడిన గుంటలలో నుండి వారిని విడిపించెను" (కీర్తనలు 107:20).
- "నీ దినముల లెక్క సంపూర్తి చేసెదను" (నిర్గమ 23:26).
- "నా ప్రాణమా, యెహోవాను సన్నుతించుము. ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము. ఆయన నీ దోషములన్నిటిని క్షమించువాడు నీ సంకటములన్నిటిని కుదుర్చువాడు. సమాధిలో నుండి నీప్రాణమును విమోచించుచున్నాడు. కరుణా కటాక్షములను నీకు కిరీటముగా ఉంచుచున్నాడు. పక్షిరాజు యౌవనమువలె నీ యౌవనము క్రొత్తదగుచుండునట్లు మేలుతో నీ హృదయమును తృప్తిపరచు చున్నాడు.



# అధ్యాయము - 7
# ప్రశ్నలు

**Q. : ఎందుకు క్రీస్తును ఆరాధించేవారు బలహీనులై యున్నారు?**

**A. :** నీవు ఎవరన్నది కాక దానిని నీవు దేవుని వరముగా పొందుకోవాలి. బలహీనత అనేది శత్రువు యొక్క ఎదురు దెబ్బ అయి ఉన్నది అందువల్ల క్రైస్తవ నాయకులు రోగముతో పీడింపబడుచున్నప్పుడు మనం ఆశ్చర్యపోకూడదు.

**Q. : విశ్వాసము లేకుండా ఆశ్చర్యకరమైన స్వస్థతను పొందుకున్న ప్రజలు లేరా?**

**A. :** ఇది అప్పుడప్పుడు జరుగును. అప్పుడప్పుడు కొన్ని సార్లు క్రీస్తులో క్షమాపణ ఎలా పొందాలో దూత చెప్పినట్లు మనం వింటునట్లుగా ఉంటుంది. కాని ఇది కొంత మంది పట్ల బుద్ధిహీనత ఉన్నది. దేవుని యొక్క వాక్యము యేసు క్రీస్తు ద్వారా రక్షణ ప్రణాళికను వివరించునప్పుడు కొంత మంది దేవదూతల ప్రత్యక్షత కొరకు ఎదురు చూడటం లాంటిది.

**Q. : ప్రతి వ్యక్తి కొరకు ప్రతి సమయంలోనూ స్వస్థ పరచడం దేవుని చిత్తము అయి ఉన్నది అని నీవు చెప్పుచున్నావు?**

**A. :** అవును! ఆలోచన పూర్వకముగా అది నిజమే కాని అందరు చేస్తున్నట్లు

కాక యేసు క్రీస్తులో నమ్మకం ఉంచి ఆయన సత్యాన్ని తెలుసుకొని దేవుని చిత్తము కొరకు అందరు రావాలి. మనము ఏది నమ్మామో దానిని అనుభవించటానికి నిర్ణయించుకోవాలి.

యేసయ్య చేసిన దానిని బట్టి మనం విశ్వాసము కల్గి యుండగా స్వస్థత విధానం ప్రారంభం అవుతుంది. అప్పుడు మనం విశ్వాస మందు నిలబడి దేవుని వాక్యం చేత పోషింపబడుతు ఉండగా మన ఆలోచన, మాటలు, క్రియలు ఆరోగ్య విషయంలో దేవుని మాటలు ఫలితము ఇచ్చునట్లుగా మార్పు చెందుతాయి

**Q. : స్వస్థత అనేది అందరి పట్ల దేవుని చిత్తము కాదు అని మానవుని యొక్క అనుభవము ద్వారా చూపించుట లేదు?**

**A. :** ప్రజలు చేసే దానిని బట్టి మనం దేవుని యొక్క చిత్తానికి తీర్పు తీర్చలేము. దేవుని చిత్తాన్ని నిర్ణయించటానికి దేవుడు తనకు తానుగా వినయముగాఏమి చెప్పాడో దానిని పరిశీలించాలి. గత కాలములో కొంత మంది ప్రజలు వారి యొక్క స్వస్థత కొరకు దేవుని అర్థం చేసుకోకుండా ఆయనను హత్తుకొన్నారు.....ఇది మంచి కారణం కాదు

యేసయ్య నిన్ను ప్రేమిస్తున్నాడు మరియు నీవు సంతోషముగా ఉండటానికి నీ కొరకు ఆయన చెల్లించిన దానిని పొందుకోవడానికి నిన్ను కోరుచున్నాడు. అవిశ్వాసము నిన్ను దోచుకొన్నట్లు దానిని ఆహ్వానించవద్దు.

- మత్తయి 13:58 "వారి అవిశ్వాసమును బట్టి ఆయన అక్కడ అనేక అద్భుతములు చేయలేదు." హెబ్రీ 3:12 "సహోదరులారా, జీవముగల దేవుని విడిచి పోవునట్టి విశ్వాసములేని దుష్ట హృదయము మీలో ఎవని యందైనను ఒకవేళ ఉండునేమో అని జాగ్రత్తగా చూచుకొనుడి."



- కొంత మంది ఎందుకు స్వస్థపడలేదు?
- ఎందుకు కొంత మంది ప్రజలు యేసు క్రీస్తు ఇచ్చినటువంటి క్షమాపణను, రక్షణను అంగీకరించలేదు?

యేసు అందరి కొరకు చనిపోయెను. కాని అందరూ దానిని నమ్మలేదు. మరియు యేసు క్రియ రూపంగా యేసు ఏమి చేశాడో దానిని అంగీకరించారు. ప్రజలు ఎందుకు స్వస్థపడలేదో ప్రధమ కారణం ఏమనగా స్వస్థత వారి కొరకు యేసయ్య సిద్ధ పరచాడు అనేది వారికి అర్థం అయ్యేటట్లు ఎవరు వారికి చెప్పని కారణంగా అందువల్ల వారి అవివేకము ద్వారా సాతాను వారు సంతోషముగా ఉండటానికి యేసయ్య చెల్లించిన దానిని వాడు దోచుకుంటున్నాడు.

**Q. : స్వస్థత పడటానికి ప్రజలు విశ్వాసము కల్గి యుండనందున నీవు వారిని ఖండిస్తున్నావా?**

**A. :** కాదు. యేసు యొక్క ఆత్మ ప్రజలను ఖండించడానికి కాదు మనకు సహాయపడటానికి ఆయన వచ్చాడు మనలను ఖండించటానికి యేసయ్య సత్యాన్ని తెలియజేయలేదు కాని మనలను స్వతంత్రులుగా ఉంచాడు.తెలియజేయబడిన సత్యాన్ని తెలుసుకోక పోవడమే తప్పు అదే మన ఆశీర్వాదాలను దొంగిలిస్తుంది.

ప్రజలు విశ్వాసము కల్గి ఉండకపోవటానికి కారణం ఏమనగా సత్యాన్ని వారు స్పష్టముగా వినకపోవటమే విశ్వాసమనేది పుట్టుకతో వచ్చింది కాదు. ప్రజలలో విశ్వాసము కొదువుగా ఉన్నప్పటికియేసయ్య వారికి స్వస్థతను ఇచ్చాడు. ఎందుకు అంటే ఎవరు ఎప్పుడు వారికి చెప్పలేదు. అందువల్ల లేఖన భాగముల నుంచి తీయబడిన ఈ పుస్తకములోని వర్తమానము నీకుఅవసరమై యున్నది. నలిగిన వారి అందరి పట్ల

నేను జాలి కలిగి యున్నాను. యెవర్ని ఖండించడానికి ఎటువంటి అవకాశము లేదు. నా కోరిక ఏమిటి అంటే ఇప్పుడు దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు. అని స్పష్టముగా చెప్పటమే. మరియు నీవు స్వస్థత పొందుట కొరకు ముందుగానే దేవుడు సిద్ధ పరచాడు.

గొప్ప విశ్వాసము వున్న వ్యక్తి నాకు తెలుసుకాని అతను స్వస్థత పడలేదు.

ఒక గొప్ప సమస్య ఆలోచన చేయబడుతుంది. అది ఏమిటి అంటే స్వస్థత తక్షణమే జరిగియున్నది. ప్రజలు స్వస్థపడగలరు. లేక స్వస్థత విధానాన్ని ప్రారంభించగలరు. కాని విశ్వాసాన్ని విడిచిపెట్టడానికి నిర్ణయించుకుంటారు.

దేవుడు తన పనిని తాను చేస్తాడు కాని మనం దానిని పొందుకోవడానికి సిద్ధపడనట్లయితే సాతాను అనుమానము ద్వారా మన యొద్ద నుండి దొంగిలిస్తాడు. సాధారణ సమస్య ఏమనగా స్వస్థత పరచడానికి ఒక విధానము సమయము ఉందని అనుకోవటమే

మత్తయి 13:19 "ఎవడైనను రాజ్యమును గూర్చిన వాక్యము వినియు గ్రహింపక యుండగా, దుష్టుడు వచ్చి వాని హృదయంలో విత్తబడిన దానిని యెత్తికొని పోవును; త్రోవ ప్రక్కను విత్తబడినవాడు వీడే"

నీవు అర్థం చేసుకోవలసిన విషయం ఏమిటి అంటే కొంత మంది దేవుని యందు గొప్ప విశ్వాసము కల్గి యుంటారు. కాని వారిని స్వస్థపరచటం దేవుని యొక్క ఉద్దేశ్యము అని ఇంకా వారు నమ్మరు. చాలా మంది స్పష్టమైన ఆత్మీయ సత్యానికి బదులుగా స్వస్థతను గురించి మానవుల ఆచారములను బోధించారు అందరికంటే నిజముగా ఎవరు నమ్మకం కలిగియున్నారో దేవునికి మాత్రమే తెలుసు. అందువల్ల ఇతరులు దేవుని యొద్దకు వెర్రి వారి వలె కొంతమంది పొందుకున్నట్లు



వీరు కూడా పొందుకోవటానికి ప్రయత్నం చేస్తారు. నేను ఎవరికి న్యాయం తీర్చుటలేదు, ఖండించుట లేదు, కాని నీవు పొందుకోవటానికి యేసయ్య ఏమి చెల్లించాడో దానిని దానిని పొందుకొనుటకు నిన్ను ప్రోత్సహించుచున్నాను. మరియు దేవుడు నిన్ను ఎంతగా ప్రేమిస్తున్నాడో గుర్తు చేస్తున్నాను. ఆయన మాటలు ఇప్పటికి నీవు నమ్మకపోయి నట్లయితే! ఈ పుస్తకము బైబిలు నందు యేసు ఏమి చేశాడో దానిని చూపిస్తుంది. దేవుడు ఏమి చెప్పాడో దానిని నమ్మటానికి నీవు ఎంచుకున్నప్పుడు స్వస్థత కార్యము నీ శరీరము నందు ప్రారంభము అవుతాది.

**Q. : యేసయ్య భూమి మీద పరిచర్య చేస్తున్నప్పుడు అందరు తక్షణమే స్వస్థత నొందలేదా?**

**A. :** ఎప్పుడు జరగలేదు. మార్కు 8:22-25 "ఒక గ్రుడ్డి వాని పట్ల యేసయ్య పరిచర్య చేస్తున్నప్పుడు గ్రుడ్డి వాని మీద యేసయ్య చేతులుంచిన తరువాత అతడు మనుష్యలను చెట్లు నడుస్తున్నట్లు చేసాడు. వేరే మాటలలో చెప్పాలంటే అతడు చూడగల్గాడు కాని అంత మంచి దృష్టితో కాదు. తిరిగి యేసయ్య అతని మీద చేతులుంచి నప్పుడు మాత్రమే సరైన దృష్టిని పొందుకున్నాడు. ఎక్కువ సమయం అందులో లేకపోయినప్పటికి అది స్వస్థత యొక్క విధానాన్ని చూపిస్తుంది. తక్షణమే మాత్రము కాదు. (మార్కు 8:25) తరువాత ఆయన చేతులను అతని కళ్ళ మీద చేతులుంచి చూడగల్గినట్లు చేయగా అతనికి దృష్టి తిరిగి ఇవ్వబడి అందరిని స్పష్టముగా చూచెను.

లూకా 17:12-19 -స్వస్థత పొందిన 10 మంది కుష్టురోగులను గూర్చి చెప్తుతుంది. "వారు వెళ్ళు చుండగా"

వారు యేసయ్యకు దగ్గరగా ఉన్నప్పుడు స్వస్థత అక్కడ నిరూపించ బడలేదు వారు ఆయనను విడిచిపెట్టిన తరువాత జరిగింది. లూకా 17:142 అయితే ఆయన వారిని చూచినప్పుడు వారికి చెప్పెను.

"వెళ్ళి యాజకులకు మిమ్ములను మీరు కనపర్చుకొనండి" వారు ఆ విధంగా వెళ్ళినప్పుడు వారు శుద్ధి నొందిరి.

యోహాను 9:6,7 కొంత సమయం తరువాత జరిగిన స్వస్థతను ఇది చెప్తుంది.

మన విశ్వాసము బలముగా వృద్ధి నొందుచుండగా స్వస్థత కార్యము కొన్నిసందర్భాలలో త్వరితముగా జరగటం చూస్తాము.

**Q. : కొంద మంది ప్రజలు స్వస్థతను పొందుకొని తిరిగి అనారోగ్యులు అవుతారు ఎందుకు?**

**A. :** మనం పతనం అయిపోయినటువంటి లోకంలో జీవిస్తున్నాము. మరియు రోగము అనేది నిజం దానిని మనం ఎదుర్కొనాలి.లేఖనములు తెలియజేసినది ఏమనగా రోగము అనేది మన శత్రువు నుండి వస్తునటువంటి దాడి. అందువల్ల రోగము పారద్రోలటానికి మన తప్పక నేర్చుకోవాలి. ఒకటి కంటే ఎక్కువ మనము ఎదుర్కోన్నప్పుడు ఆ అనుభవానికి మన ఆశ్చర్యపడకూడదు. మన జీవితంలో రోగము స్థిరముగా ఉన్నప్పుడు వేచి చూడటానికి బదులుగా రోగము యొక్క మొట్ట మొదటి లక్షణము చూచినప్పుడే విడిచిపొమ్మని మనం దానిని ఆజ్ఞాపించాలి. మరియు దేవుని వాక్యము మీద విశ్వాసముతో మనం నిలబడాలి.యేసు క్రీస్తు లేఖన భాగములు మాట్లాడుట చేత సాతాను యొక్క దాడిని వెళ్ళగొట్టాడు. మనమును అదే విధముగా చేయాలి.

మనము ఎంత బాధ్యత కల్గియున్నామో దానిని చూడకుండా యేసయ్య



మనలను ప్రేమిస్తున్నాడు కారణం లేకుండా మనం బాధపడటం ఆయనకు సంతోషం కాదు. సాతాను నుండి వచ్చు ప్రతి దానిని వెళ్ళగొట్టడానికి కార్యరూపంలో ఉండటానికి మనం సిద్ధపడవలసిన అవసరమైయున్నది. మరియు దేవుని యొద్ద నుండి వచ్చేదాన్ని పొందుకోవటానికి సిద్ధంగా ఉండాలి. యేసయ్య ఆశీర్వదించటానికి ఎలాంటి బలవంతము చేయడు. దేవునికి లోబడాలి సాతానును గద్దించాలి. దాని అర్ధము ఏమనగా వాడి క్రియలన్నింటిని మనం గద్దించాలి -రోగము కూడ.

**Q. : రోగమనేది మన శత్రువు నుండి వస్తున్న దాడి అని చెప్పుట ద్వారా నీవు ఏమి అనుకుంటున్నావు?**

**A. :** సాతాను వ్యక్తిగతంగా చూపించే దానికి మరియు మరియు ప్రతిరోగానికి ప్రత్యక్ష కారణమునకు నా ఖచ్చితమైన భావన కాదు కాని లేఖన భాగము ఏమి చెప్తుంది అంటే అదాము దేవుని మాటకు దేవునికి వ్యతిరేఖంగా తిరుగుబాటుచేసి సాతాను యొక్క మాటను వినుట ద్వారా వచ్చిన ఫలితమే రోగము యొక్క ఉత్పత్తి.

రోమ 5:12 "ఇట్లుండగా ఒక మనుష్యుని ద్వారా పాపమును పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికి సంప్రాప్త మాయెను"

అపోస్తలు 10:38 మరియు లూకా 13:16 నందు యేసు మరియు ఆయన శిష్యులు రోగము యెడల సాతానును నిందించిరి

మనయొక్క ఉదాహరణ – యేసు

యోహాను 14:12 స్వయంగా రోగముతో మాట్లాడాడు అదే విధముగా

దెయ్యము లతో మాట్లాడాడు (మార్కు 9:25; లూకా 4:35,39)

**Q. : ఎందుకు కొంత మంది త్వరగా స్వస్థత పొందుచున్నారు? కొంతమంది ఎందుకు స్వస్థత పొందటానికి ఎక్కువ సమయం తీసుకొంటున్నారు?**

**A. :** అందరి వ్రేలి ముద్రలు ఓకేలాగున ఉండవు. ఇది దేవుడు మాత్రమే చేసినది. ఈ ప్రశ్నకు ఇదే సంపూర్ణమైన జవాబు. ప్రజలు వ్యక్తిగతమై యున్నారు. కాని అందరి యెడల దేవుడు మనం విధేయులైనట్లుగా ఆయన పని చేస్తున్నాడు. ఆయన పరిపూర్ణ ప్రేమ యందు మనము నమ్మకం కల్గి యుండాలి. మన భాగము ఏమనగా ఆయన మాటను నమ్మి మనకిచ్చిన దాని పట్ల గొప్ప కల్గి ఉండాలి. అంతే గాని ఎవరో పొందుకున్న దాన్ని బట్టి ఫిర్యాదు చేసేవారముగా ఉండకూడదు. స్వస్థత త్వరగా సంభవించక పోయినట్లయితే అపనమ్మకాన్ని లేక అనుమానాన్నివక్యపరచడానికి బదులుగా ఈ మాటలు చెప్పుట ద్వారా మనం దేవునికి బాద్యులమై యుండాలి. "ఇప్పుడు నా శరీరమందు నా యొక్క స్వస్థత శక్తి కార్యము జరుగుచున్నందున ప్రభువా! నీకే వందనాలు"

**Q. : రోగస్థులైన ప్రజలను చూచి వారు ఆ రోగానికి తగిన వారని నీవు చెప్పుచున్నావా?**

**A. :** కాదు. కొన్ని రోగాలు అనారోగ్యము యొక్క ఫలితం కావచ్చు మరియు మనం ఎన్నుకొనే జీవిత విధానం కావచ్చు. కాని అన్ని వేళల కాదు. చాలా మంది ప్రజలు ఇతరుల తప్పుడు నిరణయాలను బట్టి మరియు ప్రమాదల వల్లను రోగగ్రస్థులు కావటానికి ఎవరు తగిన వారు కాదు. వారి తప్పుడు నిర్ణయమే రోగము వారి పై దాడిచేసే కారణం కావచ్చు కాని మన అందరి పాపముల నిమిత్తం యేసు చనిపోయెను. దేవుడు క్షమిస్తున్నాడు. అందువల్ల మనకు మనం క్షమించుకోవాలి అదే విధంగా



ఇతరులను క్షమించాలి మన అందరికి దేవుని యొక్క దయ అవసరమై యున్నది.

**Q. : దేవుని యొద్ద నుండి స్వస్థత పొందటానికి నేను పరిపూర్ణంగా ఉండాలా?**

**A. :** కాదు. పరిపూర్ణమైన ప్రజలు మాత్రమే దేవుని యొద్ద నుండి సహాయం పొందుకున్నట్లయితే మనలో ఎవరు ఏది పొందుకుని ఉండేవారు కాదు. మన మందరము త్రోవ తప్పిన వారమే మరియు దేవుని కృప అవసరము కల్గి యున్నాము దేవుని యొద్ద స్వస్థతను పొందుకోవటమనేది పోరాటం కాదు. కాని అది మన కోసము సిద్ధ పాటు చేసిన ఉచిత వరమైయున్నది.

**Q. : ఎందుకని యేసు అందరు స్వస్థత పడాలి అని బలవంతం చేయుటలేదు?**

**A. :** ఆయన యొక్క ఆశీర్వాదాలు లేక ఆయనను తృణీకరించుటకు లేక ఆయనను అంగీకరించుటకు ఆయన మనకు ఎన్నుకొనే స్వేచ్ఛను ఇచ్చియున్నాడు. ప్రేమ ఇతరులను బలవంతము చేయదు, ప్రేమ ఆహ్వానిస్తుంది. పరిపూర్ణమైన ప్రేమతో దేవుడు మనలను ప్రేమిస్తున్నట్లు బైబిల్ బోధిస్తుంది.

**Q. : మనలను పరిపూర్ణులుగా చేయడానికి బాధపెట్టడం దేవుని మార్గం అయిఉన్నదా?**

**A. :** కాదు. జబ్బు అనేది ఏ మనిషిని మంచి వ్యక్తిగా చేయలేదు. కొంతమంది ప్రజలు మంచి వారిగా అగుటయు మరియు గొప్ప బాధ భావము గల వారు ఎందుకంటే వారి బాధలలో దేవుని వైపు తిరుగుచున్నారు. మరియు మార్పు చెందటానికి దేవుని కృపను పొందుచున్నారు. కావున

చాలా మంది ప్రజలు బాధల కారణంగా చెడినవారైనారు. అందువల్ల బాధ ప్రజలను అభివృద్ధి చేస్తుంది. అనే భావన మనం ఇవ్వకూడదు. ఆ గౌరవము దేవునిది. రోగమనేది ఒక విధమైన వేదన క్రైస్తవులు దాని నుండి భయటకు రావాలి. ఎందుకనగా యేసయ్య ఆ రోగముల నుండి మనలను విడిపించాడు. కొన్ని క్రమశిక్షణ పద్దతులను పాటించుట వలన స్వస్థతను మనం సంపాదించలేము. దేవుని ఆజ్ఞలను అజ్ఞానముగా ఆలోచించుట వలన చెడ్డ ఫలితాన్ని కొనసాగింపకపోవుట ద్వారాను ఎవడును మోసగించబడడు అందుకు స్వస్థత పొందడానికి యేసయ్య వెల చెల్లించాడు. కాని మనం దేవుని యెడల తిరుగుబాటు చేసి మరియు ఆయన ఆజ్ఞలను లెక్కపెట్టకుండా తృణీకరించి దేవుని దయగల వరాలను తృణీకరించుట కొరకు మనము ఎన్నుకొను చున్నాము. ఆయన యొక్క స్వస్థత శక్తి మన యొద్దకు ప్రతిసారి వస్తుఉండగా దేవుని మాట వినుట తృణీకరించుట ద్వారా మన వెనుక వస్తున్నటువంటి రోగుల కొరకు మనం ద్వారము తెరచుచున్నాము. దేవుని యొక్క ఔషధము అనగా అర్థం నీ ఆలోచన మార్చుట అందువల్ల నీవు ఆలోచిస్తావు. ఆయన మాటలలో దేవుడు చెప్పిన దానితో పనిచేస్తావు, మాట్లాడతావు. (ఆరోగ్యశాస్త్రము కూడా నిరూపించినది ఏమనగా మన ఆలోచనలు మన మాటలు మన శరీరము మీదే ప్రభావము చూపుతాయి) దేవుని ఔషదము యొక్క ప్రాధమిక మార్గము ఏదనగా మనలను మార్పు చెందించుటయే.

**Q. : ఎందుకు మా సంఘము దీనిని బోధించుట లేదు?**

**A. :** ఇది ఒక ప్రభళమైన ఆలోచన. సంఘము దీనిని బోధించకపోయి నట్లయితే అది సత్యము కాకుండ పోదు ఇది పొరపాటు అయి ఉన్నది. మన అందరము ఎక్కువగా నేర్చుకోవాలి. యేసు క్రీస్తు ద్వారా



బోధింపబడిన అపో॥పౌలు కూడ చెప్పినది ఏమిటి అంటే ఆయనకు తెలిసిన దానిని వివరించాడు. క్రైస్తవులను సాతాను దొంగిలించింది. ఎందుకనగా స్వస్థతను మనము సంపూర్ణముగా అర్థం చేసుకోలేదు. మీ బోధకులు, సంఘ నాయకులు ప్రశ్నలకు బహుశా కొంచెం దయ గల మాటలు వ్యక్తిగతముగా చెప్పియుండవచ్చు. కానికొంత మంది. ప్రజలకు ఏమి బోధించబడిందో దానినే బోధిస్తారు. వారి యొక్క బోధకులు స్వస్థత గురించి అర్థము చేసుకోకపోయినట్లయితే వారు చెప్తారు. అని మనం ఎదురు చూడటం అనిత్యయము.

**Q. : రోగ గ్రస్థులు కాకపోతే మనం ఎలా చనిపోతాము?**

**A. :** బైబిలులో చాలా మంది రోగము లేకుండానే చనిపోయారు మీరందరూ కూడా నెమ్మదగా ఊపిరి వదిలి చనిపోవలసి యున్నది. యేసుక్రీస్తు యొక్క విశ్వాసిగా నీవు ఎలా చనిపోవుచున్నది అనేది విషయం కాదు. పరలోకంలో యేసుక్రీస్తుతో నిత్యత్వములో ఉండటానికి నీవు పంపబడ్డావు. అని నీవుతెలుసుకోవాలి మరియు ఆయన నిన్ను ప్రేమతో అంగీకరించి మరియు క్షమాపణతోను నిన్ను ఆయన చేర్చుకొనును

మన పట్ల ఆయన యొక్క గొప్ప ప్రేమ కిరణంగా ఎంతో అద్భుతమైన నిరీక్షణ యేసు మనకిచ్చెను.

## చివరిగా ...

దేవుడు ముందుగానే మీ యొక్క స్వస్థత కొరకు కొంత సిద్ధపరచాడు. కాని విశ్వాసము ద్వారా ఆ సిద్ధపరచిన దానిని పొందుకోవాలి. ఉద్దేశాలు లేక అనుకూల పరిస్థితులు కాక యేసయ్య చెప్పిన వాటిని విశ్వాసముతో నమ్మాలి.

పొందుకోవటం అనగా "దానిని తీసుకోవటం" అది నీ స్వంతమని ఒప్పుకోవాలి తలంచాలి. తరువాత దానిని నీ యొద్ద నుంచి దొంగిలించటానికి ప్రయత్నించుచున్న వానిని వెళ్ళగొట్టడానికి సిద్ధంగా ఉండాలి. ఈ పుస్తకములో ఉన్న దేవుని మాట నుండి ఇవ్వబడిన వాక్యములను నిశ్చయిత గాను ధైర్యముగా చెప్పినప్పుడు నీ విశ్వాసము వృద్ధి అగును. ధైర్యముగా దేవుని వాక్యము మాట్లాడు. అది నీ జీవితంలో స్వస్థతను వృద్ధి పొందుచును విత్తనం గొప్ప పంట నిచ్చునట్లుగా అవి పనిచేయును దేవుడు తప్పక ఆయన మాటలను నిరూపించును. యిర్మియా 1:12 'యెహోవా - నీవు బాగుగా కనిపెట్టితివి. నేను చెప్పిన వాక్యము నెరవేర్చుటకు నేను ఆతుర పడుచున్నాననెను."

ఈ పుస్తకం ఒకసారి చదివి ప్రక్కన పడవేయుట కాదు. దీనిని కూడా నీ యొక్క విశ్వాసము కొరకు ఆహారముగా ప్రతి సారి ఉపయోగించాలి. (నీవు ఆరోగ్యముగా ఉన్నప్పటికి కూడా)

రోగములను అదుపుచేసే దేవుని యొక్క ఔషదాన్ని ఎక్కువ మోతాదు అనుకోవద్దు ఈ అద్భుతము అయిన ఔషదమును పంచుటకు తగినది నీవు ప్రేమించే ప్రతి ఒక్కరికి వారి అవసరతలో ఉన్నప్పుడు ఈ పుస్తకమును వారికి ఒకటి ఇవ్వాలి.

మన కోసము గొప్పకార్యములు చేసిన యేసుక్రీస్తు యెల్లప్పుడు స్తుతింపబడును గాక! పరలోకంలో రోగము లేదు. "ఆయన చిత్తము పరలోకములో నెరవేరునట్లు భూమి మీద నెరవేరును గాక" మత్తయి 6:10.